సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

మంగళవారం • 29 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 185 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



అటవీశాఖ నిర్లక్ష్యానికి
గజరాజు బలి
కొమరాడలో ఘటన

పార్వతీపురం, న్యూస్‌లీడర్ : అధికారుల నిర్లక్ష్యానికి గజరాజు బలైన ఘటన సోమవారం కొమరాడలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గత ఎనిమిది నెలల క్రితం ఒడిశా నుంచి శ్రీకాకుళం జిల్లా పాలకొండ నుంచి జియ్యమ్మవలస మీదుగా కొమరాడా మండలంలోకి ఏనుగుల గుంపు చేరింది. వారం క్రితం నుండి కొమరాడలో సంచరిస్తున్న 7 ఏనుగుల గుంపులో ఒక పెద్ద ఏనుగు తప్పిపోయింది. అప్పటి నుండి ఆ ఏనుగు కల్లికోట దుర్గి గుణం పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ రైతులపై దాడి చేసింది. మూడు రోజుల క్రితం కల్లికోట వద్ద పొలంలో బస్తాలో ఉన్న గులుకులను ఏనుగు మిగతా 2లో

కాపీ చంద్రయ్య

వైసీపీ పథకాలు యథాతథంగా...

హోదా నుంచి నవరత్నాలవరకు అన్నీ దోపిడీ

నలభై ఏళ్ల సీనియార్టీ ఇలా పనికొచ్చింది



జగన్ ట్రాప్‌లో బాబు

(ప్రత్యేక ప్రతినిధి)

రాజకీయ క్రీడలో ఎత్తులు, పై ఎత్తులు వేయడంలో చంద్రబాబు అపర చాణక్యుడని అందరూ అనేవారు. మొన్నటివరకు బాబు కూడా అలాగే ప్రవర్తించి తన చాణక్యనీతిని బైట పెట్టుకొనేవాడు. కానీ 2014 ఎన్నికల్లో విజయంసాధించిన తరువాత బాబు తెలివితేటలు తగ్గిపోయాయా? అన్నివిషయాలలో బొక్కబోర్లా పడుతున్నాడని ప్రతిపక్షాలే కాదు స్వపక్షాలు కూడా విమర్శిస్తున్నాయి. నలభై యేళ్ల సీనియర్ అని చెప్పుకునే చంద్రబాబు నలభై ఏళ్ల వయసున్న జగన్ పన్నిన ఉచ్చులో బాగా ఇరుక్కుపోయాడని తెలుగుదేశం నేతలే బాహాటంగా వ్యాఖ్యానించడం విశేషం. జగన్ సంవత్సరం క్రిందట ప్రజాసంకల్పయాత్రలో ప్రకటించిన నవరత్నాలు మంచి ప్రజాదరణ పొందింది. ముఖ్యంగా పింఛన్లు రెండువేలకి పెంచడం, డ్వాక్రా మహిళలకి ఆర్థిక సాయం, లాంటి పథకాలకి ప్రజల్లో సుముఖత వ్యక్తం అయ్యింది.ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని తెలిసి ఆదరాబాదరాగా ముఖ్యమంత్రి చంద్రబాబు, జగన్ నవరత్నాలని ఒక్కొక్కటిగా దొంగిలించడం మొదలెట్టారు. సామాజిక పింఛన్ల పెంపుతో జగన్‌ని దెబ్బతీద్దామని బాబు భావించారు. నారా చంద్రబాబునాయుడు ఇస్తున్న హామీలు చూస్తుంటే కళ్లు బైర్లు కమ్మక మానవు. గడచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలకే ఇంకా దిక్కు లేదు గానీ... కొత్తగా హామీలిచ్చేందుకు కూడా బాబు చేస్తున్న యత్నాలన్నీ దుస్సాహసం కిందే లెక్కేసుకోక తప్పదు. గడచిన ఎన్నికల్లో రైతులకు రుణ మాఫీ - డ్వాక్రా రుణాల మాఫీతో పాటు చాలా హామీలనే ఇచ్చిన చంద్రబాబు... వాటిలో మెజారిటీ హామీల అమలు జోలికి వెళ్లలేకపోయారు. ఇందుకు ప్రధాన కారణంగా నిధుల లేమే. రాష్ట్ర విభజన నేపథ్యంలో తీవ్ర ఆర్థిక లోటుతో కొత్త ప్రయాణం ప్రారంభించిన నవ్యాంధ్రకు నిధుల లభ్యత అంత ఈజీ కాలేదు. ఈ నేపథ్యంలో రైతు రుణ మాఫీపై కొంత కసరత్తు చేసిన చంద్రబాబు.... తొలి మూడు విడతల నిధులను ఎలాగోలా సర్దుబాటు చేశారు. ఇందులో మూడో విడత నిధుల కోసం ఏకంగా అప్పులు చేశారు. తాజాగా ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ... నాలుగు - ఐదు విడతల రుణ మాఫీ కోసం మొత్తం నిధులనే అప్పుగా తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ క్రమంలో డ్వాక్రా రుణాల మాఫీ అమలుపై మాటెత్తడానికి కూడా చంద్రబాబు సాహసించలేకపోయారు. అయితే అప్పుడే నాలుగున్నరేళ్లు పూర్తి అయిపోయాయి. మరో మూడు నెలల్లో మరోమారు ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో డ్వాక్రా మహిళలను ఊరించేందుకు చంద్రబాబు ఏకంగా ఓ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో గడచిన ఎన్నికల్లో తాను ఇచ్చిన డ్వాక్రా రుణాల మాఫీని మాట మాత్రంగా కూడా ప్రస్తావించని చంద్రబాబు... కొత్తగా ప్రతి డ్వాక్రా మహిళకు రూ.10 వేల నగదుతో పాటు ఉచితంగా స్మార్ట్ ఫోన్ అందిస్తానని ప్రకటించారు. దీనికి ఎంతలేదన్నా రూ.15 వేల కోట్ల మేర నిధులు అవసరమని అంచనా.పోనీ డ్వాక్రా మహిళలకు ఇస్తామన్న పదివేలు కూడా పోస్ట్‌డేటెడ్ చెక్‌లు ఇస్తారట.అంటే చెక్కుల ఉస్తే కానీ బాబు మాటలు నమ్మే స్థితిలో మహిళలు లేరనే అర్థం కదా! అసలు ఈ చెక్కులుపై ఎవరు సంతకం పెడతారు. సంక్షేమ పథకాల లబ్ధి ఇలా చెక్కులుగా ఇవ్వోచ్చా? ఈసీ అభ్యంతరాలు చెప్పదా? అన్నీ ముందు చూపిలేని నిర్ణయాలే. ఈ హామీకి కాస్తంత ముందుగా అప్పటిదాకా ఉన్న పెన్షలన్నింటికీ రెట్టింపు సొమ్ము ఇస్తున్నట్లు ప్రకటించిన చంద్రబాబు... అందుకోసం కూడా అదనంగా మరో రూ.5 వేల కోట్ల మిగతా 2లో

ముంపు మండలాల పిటిషన్
కొట్టేసిన సుప్రీం




న్యూఢిల్లీ : పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాల ఓటర్లను ఆంధ్రాలో కలుపుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తెలంగాణ కాంగ్రెస్ నేత మర్రి శశిధర్‌రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. కాగా ఈ కేసులో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) స్పష్టం చేశారు. శశిధర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేశారు. రాజ్యాంగ విరుద్ధంగా కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిందన్న న్యాయవాది జంధ్యాల. రవిశంకర్ సుప్రీంకోర్టులో వాదించారు. ఇప్పటికే దీనిపై దాఖలైన పిటిషన్ తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.

స్కూల్ బస్సు బోల్తా
నలుగురి పరిస్థితి విషమం



గుంటూరు : ప్రైవేటు స్కూల్ బస్సు బోల్తాపడిన ఘటన గుంటూరు జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. 85 మంది విద్యార్థులతో ప్రయాణిస్తున్న క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన బస్సు వంతెన పైనుంచి కాల్వలోకి బోల్తాపడింది. సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో పదిమంది విద్యార్థులకు తీవ్రగాయాలు అయ్యాయి. నలుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన చిన్నారులను స్థానిక ఆసపత్రికి తరలించారు. గుంటూరు జిల్లా వెల్దుర్తి మండలం మండాదిగోడు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. తమ పిల్లలు ప్రయాణిస్తున్న స్కూల్ బస్సు బోల్తా పడిన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఒక్కసారిగా భయాం దోళనకు గురయ్యారు. గాయపడిన పిల్లలను తరలించిన ఆస్పత్రికి చేరుకొని ఆస్పత్రి ముందు ఆందోళ నకు దిగారు. అంతకుముందు సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు స్థానికుల సహకారంతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామక ృష్ణా రెడ్డి హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకుని.. గాయపడ్డవారికి తనవంతు సాయం అందించారు.

ఆయన మారని
పార్టీలు లేవు
దగ్గుబాటిపై చంద్రబాబు సెటైర్లు



అమరావతి: అధికారం కోసమే దగ్గుబాటి కుటుంబం వైసీపీలో చేరుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్ర బాబు నాయుడు విమర్శిం చారు. దగ్గుబాటి మారని పార్టీలు లేవన్న ఆయన.. ఆర్ఎస్ ఎస్‌తోపాటు అన్ని పార్టీల చుట్టూ ప్రదక్షిణలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో పురందేశ్వరి కేంద్రమంత్రి అయితే దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా ఉన్నారని, ఆ తర్వాత కాంగ్రెస్‌ను వదిలేసి బీజేపీలో చేరారని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ వైసీపీలో చేరుతున్నారన్నారు. వీళ్ల ఫిరాయింపులన్నీ అధికారం కోసమేనని చంద్రబాబు మండిపడ్డారు. లక్ష్మీపార్వతి కూడా అందుకే ఆ పార్టీతో కుమ్మక్కయ్యారని చంద్రబాబు దుయ్యబట్టారు. అవకాశవాదంతోనే ఆనాడు తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌ను వాడుకున్నారని.. దాంతోనే ఆయనకు అప్రతిష్ఠ తీసుకొచ్చారని తీవ్రస్థాయిలో విమర్శించారు. అలాంటి వాళ్లందరూ ఇప్పుడు ఒక చోటికే చేరారన్నారు. వాళ్ల డొల్లతనాన్ని ప్రజల్లో ఎండగట్టాలని నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎలక్షన్ మిషన్ మిగతా 2లో

అటు బాలయ్య అల్లుడు
విశాఖలో అన్నదమ్ముల సవాల్
ఇటు ఎన్టీఆర్ మనమడు





(ప్రత్యేక ప్రతినిధి)

విశాఖపట్నం పార్లమెంట్ సీటుకు ఈసారి రసవత్తరమైన పోటీ జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రతిష్టాత్మకమైన ఈ సీటు కోసం రెండు ప్రధానమైన పార్టీల మధ్య పోరు భీకరంగా సాగనుంది. దేశంలోని 543 లోక్‌సభ సీట్లలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వాటిలో విశాఖపట్నం ముందు వరుసలో ఉంటుంది. దాంతో, ఈ సీటు కోసం ఎపుడూ పోటాపోటీ వాతావరణం ఉంటుంది. 2014 ఎన్నికలలో విశాఖ నుంచి దివంగత వైఎస్సార్ సతీమణి విజయమ్మ పోటీకి దిగడంతో ఈ సీటు ఏపీవ్యాప్తంగా అందరినీ ఆకర్షించింది. ఈసారి కూడా ఇక్కడ ఎంపీ సీటు హీటెక్కించే అవకాశాలు ఎక్కువే. విశాఖ నుంచి పోటీకి రెండు దిగ్గజ కుటుంబాల నుంచి ఇద్దరు యువకులు ఎన్నికల సమరానికి సై అంటున్నారు. ఈ ఇద్దరూ విశాఖ మాజీ ఎంపీల వారసులు కూడా ౦ కావడం ఇక్కడ మరో విశేషం. అలాగే రెండు బలమైన కుటుంబాల నేపథ్యం నుంచి వచ్చినవారు కావడం గమనార్హం. టీడీపీ వరకూ తీసుకుంటే స్వర్గీయ ఎంవీవీఎస్ మూర్తి మనవడు, గీతం విద్యాసంస్థల నూతన అధిపతి శ్రీభరత్ రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రచారం సాగుతోంది. ఆయన పేరును దాదాపుగా టీడీపీ అధినాయకత్వం ఆమోదించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రీభరత్ కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావుకు కూడా మనవడు కావడంతో ఆయనకు రాజకీయ నేపథ్యం బాగానే ఉంది. ఇక, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు ఆయన రెండవ అల్లుడు, మంత్రి లోకేష్‌కు తోడల్లుడు. ఆ విధంగానూ శ్రీభరత్ విశాఖ ఎంపీ సీటుకు ప్రముఖ పోటీదారుడు కానున్నారు. ఇక, వైసీపీ నుంచి విశాఖ ఎంపీ అభ్యర్థి ఎవరన్నదానిపైన తర్జన భర్జన జరుగుతోంది. అయితే, ఆదివారం నాటి రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా సీన్ మొత్తం మార్చేసాయి. దివంగత నేత ఎన్టీరామారావు పెద్దల్లుడు దగ్గుబాటి మిగతా 2లో

నే కుర్చీ దిగిపోతా
కాంగ్రెస్‌కు కుమారస్వామి వార్నింగ్



బెంగళూరు: కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి సంకీర్ణ భాగస్వామ్య పక్షమైన కాంగ్రెస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలు 'గీత దాటుతున్నారు' అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు తరచు తమ నేతగా మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పేర్కొనడంపై ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. తానేమీ పదవిని పట్టుకుని వేలాడాలనుకోవడం లేదని సోమవారంనాడిక్కడ మీడియాతో ఆయన కుండబద్ధలు కొట్టారు. కాంగ్రెస్ నేతలు తమ ఎమ్మెల్యేలను కంట్రోల్ చేసుకోవాలని కుమారస్వామి హెచ్చరించారు. బహిరంగ సభల్లో తరచు తమ నేత సిద్ధరామయ్యేనంటూ ఎమ్మెల్యేలు చెప్పడాన్ని కుమారస్వామి తప్పుపట్టారు. కాంగ్రెస్ నేతలు అన్ని హద్దులు మీరుతున్నారని అన్నారు. గద్దె దిగడానికి తాను సిద్ధమేనన్నారు. కూటమి ప్రభుత్వాన్ని అస్థిరపరచేందుకు బీజేపీ బేరసారాలు సాగిస్తోందంటూ నిన్నమొన్నటి వరకూ మండిపడిన కుమారస్వామి, తాజాగా భాగస్వామ్య పక్షమైన కాంగ్రెస్‌కే హెచ్చరికలు చేయడంతో కర్ణాటక రాజకీయాలు మళ్లీ ఒక్కసారిగా వేడెక్కాయి.

తెలుగు పాటకు వేటూరి మేస్త్రి 8లో

సిగరెట్ కాల్చిన పైలట్ 7లో

జగమేమాయ!



సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

అటవీశాఖ నిర్లక్ష్యానికి గజరాజు బలి

(మొదటిపేజీ తరువాయి)

తింది. దీంతో మూడు రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురై అనారోగ్యంతో బాధపడింది. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు మాత్రం ఏ మాత్రం స్పందించలేదు. ఆ ఏనుగుకు ఎలాంటి వైద్య సేవలు అందించకపోవడంతో సోమవారం వేకువజామున ఏనుగు మృతి చెందింది. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు అటవీ శాఖ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాంని తెలిసింది.

కాపీ చంద్రయ్య

(మొదటిపేజీ తరువాయి)

అవసరమని పరోక్షంగా చెప్పేశారు. వీటికి తోడు ఉద్యోగులకు తాయిలాలు ఎర వేస్తున్న చంద్రబాబు... అందుకోసం కూడా రూ.5 వేల కోట్లను జమ చేయాల్సిన పరిస్థితిని కల్పించారు. రైతుల రుణమాఫీ కోసమే అప్పులు చేసిన చేస్తున్న చంద్రబాబు.. ఇప్పుడు కొత్తగా ఇస్తున్న హామీలను ఎలా అమలు చేస్తారన్న అనుమానాలు సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. పాత హామీల అమలుకే అప్పులు చేస్తున్న చంద్రబాబు... కొత్త హామీల కోసం ఇంకెంత మేర అప్పులు చేయాలన్నది ఇప్పుడు అందరి మెదళ్లను తొలుస్తున్న ప్రశ్నగా నిలుస్తోంది. గడచిన నాలుగేళ్లుగా ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టని చంద్రబాబు నాయుడకు కొత్త పథకాలు ఎన్ని "కల"లుగానే మిగిలిపోతాయి. చంద్రబాబు నాయుడు ప్రకటించే పథకాలు అన్నీ ఎన్నికల జిమ్మిక్కుగానే ఓటర్లు పరిగణిస్తారు. ఉదాహరణకు జగన్ 2 వేలు పింఛను జనాల్లోకి వెళ్లాక బాబు ఇచ్చినా కూడా బాబుకు ఆ క్రెడిట్ రావడం లేదు. డ్వాక్రా మహిళలకు సెల్ ఫోన్లు - రైతులకు రైతు రక్ష - నిరుద్యోగ భృతి ట్రాక్టర్లు - ఆటోలకు పన్ను మినహాయింపు వంటి పథకాలతో ఏపీ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. అలాగే జగన్ నవరత్నాలలో పేర్కొన్న విధంగా బీసీల్లో వివిధ కులాల వారికి ప్రత్యేక కార్పొరేషన్లు పెడుతున్నట్లు నిన్న రాజమండ్రిలో జరిగిన బీసీ సభలో చంద్రబాబు పేర్కొని జగన్ మరో రత్నాన్ని కాపీ కొట్టేశారు. ఈ ఎన్నికలలో తిరిగి అధికారంలోకి రావడం చంద్రబాబు నాయుడికి అనివార్యం. ఓటుకు నోటు కేసుతో పాటు పలు కేసులున్న చంద్రబాబు నాయుడు వాటి నుంచి బయటపడేందుకు ఈ ఎన్నికలలో గెలుపు అనివార్యంగా భావిస్తున్నారు. జగన్ చాణక్యంలోబాబు ఎలా బోల్తా కొట్టారంటే... ముందుగా జగన్ ప్రత్యేకహోదా నినాదం ఎత్తుకున్నారు..దానిపై పోరుబాట పట్టారు. బాబు దానిని కొట్టి పారేశారు. హోదా కంటే ప్యాకేజ్ ముద్దు అన్నారు. చివరికి హోదా బాట పట్టారు. బలమైన టీడీపీ, బీజేపీ జనసేన కూటమిని జగన్ చాకచక్యంగా బద్దలు కొట్టారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి టీడీపీ తనంతతానే బైటికి వచ్చేలా వ్యూహం పన్నారు. విజయంసాధించారు. జనసేన పవన్‌కి కూడా టీడీపీ తోఉంటే అంతే సంగతులు అని హెచ్చరించి బైటికి వచ్చేటట్లు చేశారు. బాబు రాజకీయాలు ఫలించలేదు. లోక్‌సభలో అవిశ్వాసం విషయంలో కూడా జగన్ ముందు ప్రతిపాదించారు.బాబు నో అన్నారు. చివరికి టీడీపీ అదే అవిశ్వాసం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇప్పుడు నవరత్నాలు విషయం .. జగన్ ముందుప్రకటిస్తే నిధులు ఎలా తెస్తారు? ఐదేళ్లు రాష్ట్ర, కేంద్ర బడ్జెట్‌లు కూడా బాబు నవరత్నాలు అమలు చేయాలంటే అని బాబు యనమల ఇతర టీడీపీ పెద్దలు ఎద్దేవాచేశారు. ఇప్పుడు అప్పుచేసి మరీ అవే నవరత్నాలని ఎన్నికల ముందు ప్రకటిస్తున్నారు.

టౌన్, కంట్రీ ప్లానింగ్
2019 డైరీ ఆవిష్కరణ



మధురవాడ, న్యూస్ లీడర్ : పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల్లో పట్టణ ప్రణాళిక విభాగం పాత్ర చాలా ముఖ్యమైనదని టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ వి. రాముడు అన్నారు. స్వామి వారు వెంకోజీపాలెం వద్ద ఉన్న సిఎంఆర్ ఫంక్షన్ లో రాష్ట్ర పట్టణ ప్రణాళిక టెక్నికల్ అఫీషియల్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నా పల్లె పల్లెల్లో నైనా ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది సహకారంతోనే ఆ ప్రాంతం అభివృద్ధి చెందు తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం బిపిఎస్ స్కీమ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్క సిబ్బంది సకాలంలో లబ్దిదారులకు నిబంధనల దరఖాస్తులు పరిశీలించి లోటుపాట్లపై గ్యాలకు తెలియ జేయాలని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జెఎస్ సర్వే జరుగు తున్న నేపథ్యంలో ఈ సర్వే రెండు వేల నలువకు ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ సర్వే ద్వారా భవిష్యత్తులో ఆయా ప్రాంతాల్లో ఏ రకమైన అభివృద్ధి పనులు చేపట్టాలన్నా ఈ సర్వే దోహదపడుతుందని దీని ద్వారానే ఏ ప్రాంతాల్లో ఏ అభివృద్ధి పనులు చేపట్టాలని చేపట్టాలన్న సర్వే ద్వారా తెలుస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణ అనుమతులు ఆన్లైన్లో ఇస్తున్న నేపథ్యంలో ఎపిడిపిఎంఎస్ ద్వారా అనుమతులు పొందుతున్న సందర్భాల్లో కొన్ని లోపాలను పూర్తిస్థాయిలో సవరించాల్సిన ఆవశ్యకత అంతరం ఉందని దాన్ని ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి సవరించింది తనవంతు కృషి చేస్తున్న తెలిపారు. అనంతరం తన ప్రణాళిక టెక్నికల్ ఆఫీస్లో చేసేస్తున్న గౌరవాధ్యక్షులు తూర్పు నియో జకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ సిబ్బం దికి ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే వాటిని ప్రభుత్వం దూర్చి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు. పట్టణ ప్రణాళిక సిబ్బంది సహకారం రాష్ట్రంలో మరువలేనదని కొనియాడారు. అనంతరం అధ్యక్షులు కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రణాళిక సిబ్బందికి రావలసిన ప్రమోషన్లు సిబ్బందికి చెంచన్న లోటుపాట్లు ఉంటే డైరెక్టర్ రాముడు దృష్టిగా దృష్టి తీసుకువెళ్లిన వాటిని పరిష్కారానికి చొరవ చూపించటం అభినం దనియమని అన్నారు.

రాష్ట్రంలో సిబ్బంది కొరతను కూడా దృష్టిలో ఉంచుకుని మరింత సిబ్బందిని పెంచాలని ఇప్పటికే సంఘం తరపున డైరెక్ట్ రామ్కి తీసుకెళ్లడం జరిగిందని ఇప్పటికే దాన్ని ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి సిబ్బందిని మరింత పెంచితే మరింత అభివృద్ధి పనులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్ బి. సువర్ణ కుమార్, జనరల్ సెక్రెటరీ వై. పద్మావతి, వుడా సీయూపీ జి.భవానీశంకర్, రీజినల్ డైరెక్టర్ వై.పి. రంగ నాయకులు, సిపి కె ప్రభాకర్, పట్టణ ప్రణాళిక జాయింట్ డైరెక్టర్ ఎం. వెంకట సుబ్బయ్య, సంఘం జోనల్ అధ్యక్షులు కె హరిదాస్, కె ప్రసాదరావు, ఎస్సె.ఎల్. సుబ్బారావు, టీ షన్ముఖ రెడ్డి, ఏసిపిలు దేవకుమార్, రహమాన్ శోభన్‌బాబు, జయరామ్, రామలింగేశ్వర రెడ్డి, శ్రీదేవి, అమ్మాజీ, బి సత్య న్నారాయణ, కె వెంకట్రావు రమణ మూర్తి, డి శ్రీనివాస్, టిపిబిఓ, టిపిఎస్లు, సిబ్బంది కన్సల్టెన్స్ ఇంజనీర్లు లైసెన్స్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

మారని పార్టీలు లేవు

(మొదటిపేజీ తరువాయి)

2019పై పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కాగా, రాజమహేంద్రవరంలో జరిగిన "జయహో బీసీ" చరిత్రాత్మక సభ అని చంద్రబాబు అన్నారు. ఆ సభను విజయవంతం చేసిన పార్టీ నాయకులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. బీసీల ఐక్యతను దెబ్బతీయాలనే కుట్ర జరుగుతోందని.. బీసీ కులాల ఐక్యతను కాపాడుకోవాలని నేతలకు సీఎం సూచించారు. గజ తుపానుపై మోదీ నిర్లక్ష్యానికి మధురైలో నిరసనలు ఎదురయ్యాయని.. తమిళనాడుతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌కు భాజపా తీరని ద్రోహం చేసిందని చెప్పారు. మోదీ, అమిత్‌షా రాష్ట్రానికి వస్తే తీవ్ర వ్యతిరేకత, నిరసనలు ప్రజల నుంచి వ్యక్తమవుతాయన్నారు. అమరావతిలో జరిగే చివరి ధర్మపోరాట సభకు జాతీయ పార్టీల నేతలంతా వస్తారని.. కోల్‌కతాలో జరిగిన విపక్షాల ర్యాలీకి దీటుగా అమరావతి సభ ఉండాలని నేతలకు సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు, నేతలు కలిసికట్టుగా పనిచేసి అమరావతి ధర్మపోరాట సభను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

టీఆర్ఎస్ ఎన్నికల అక్రమాలపై
కాంగ్రెస్ పిటిషన్లు
హైకోర్టు కీలక నిర్ణయం

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అక్రమాలకు పాల్పడ్డారంటూ కాంగ్రెస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్స్‌పై సోమవారం హైకోర్టు విచారణ చేపట్టింది. తమపై గెలుపొందిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ 12 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, ఒక టీడీపీ అభ్యర్థి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ అభ్యర్థులు వేసిన పిటిషన్లన్నిటిని ఒకే కేసు కింద పరిగణించి విచారిస్తామని హై కోర్టు స్పష్టం చేసింది. కొడంగల్ అధికార పార్టీ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి ఎన్నికల నియమావాలిని ఉల్లంఘించారని, ఎన్నికల్లో రూ. 6.5 కోట్లు ఖర్చు చేసినట్లు డైరీ దొరికిందని కాంగ్రెస్‌నేత రేవంత్ రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. ధర్మపురి టీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఎన్నికను రద్దు చేయాలని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిటిషన్ వేసారు. కొంత మంది అధికారులు కొప్పుల ఈశ్వర్‌తో కుమ్మక్కై ఈవీఎంల టాంపరింగ్ చేశారని, ఈవీఎంలు భద్రపరిచిన గదులకు కనీసం సీల్ కూడా వేయలదని, భద్రతను గాలి కొదిలేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎన్నికల జరిగిన 45 రోజులు లోపు మాత్రమే కోర్టును ఆశ్రయించే అవకాశం ఉండడంతో కాంగ్రెస్ నేతలు డీకే అరుణ, దాసోసు శ్రవణ్ కుమార్, నాగం జనార్దన్ రెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, అద్దంకి దయాకర్, ఫిరోజ్ ఖాన్ ,టీడీపీ అభ్యర్థి చంద్ర శేఖర్‌లు పిటిషన్లు వేసారు.

రాష్ట్రాన్ని ఎవరూ బాగుచేయలేరు
కమల్‌హాసన్ సంచలన వ్యాఖ్యలు

చెన్నై: సినీ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కమల్ హాసన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమిళనాడును ఏ నాయకుడు బాగుచేయలేడని, తమిళనాట అత్యవసరంగా రాజకీయ ప్రక్షాళన జరగాలని అన్నారు. తమిళనాట గ్యోబాక్ నినాదాలు ఇవ్వడంపై ప్రధాని మోదీ సమీక్షించుకోవాలన్నారు. రాజకీయాల్లోకి వస్తున్నట్టు ప్రకటించి... పార్టీ స్థాపించిన కమల్ హాసన్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'భారతీయుడు-2' సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే.

తృణమూల్ ఎంపీ ఆస్తులు సీజ్

కోల్‌కతా : పోంజి స్కామ్‌కు సంబంధించి తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కేడీ సింగ్‌కు చెందిన రూ 238 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ సోమవారం సీజ్ చేసింది. కుఫ్రిలోని రిసార్ట్, చండీగఢ్‌లో ఓ షోరూమ్‌తో పాటు హర్యానాలో ఎంపీకి చెందిన పలు ఆస్తులను ఈడీ సీజ్ చేసింది. ఎంపీ సింగ్‌కు చెందిన పలు బ్యాంక్ ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపచేశారు. రూ 1900 కోట్ల ఈ కుంభకోణంలో సింగ్ పాత్రపై గత కొంత కాలంగా ఈడీ దృష్టి సారించింది. 2016 సెప్టెంబర్ నుంచి సింగ్‌తో పాటు ఆయనకు చెందిన అల్‌కెమిస్ట్ ఇన్‌ఫ్రా రియల్టీ లిమిటెడ్‌పై ఈడీ విచారణ కొనసాగుతోంది. ఈ కంపెనీ ప్రజల నుంచి అక్రమంగా పెట్టుబడులను సమీకరించే స్కీమ్‌ను ప్రారంభించిందని 2015 నుంచి రూ 1916 కోట్లను చట్టవిరుద్ధంగా సేకరించిందని సెబీ, ఈడీ ఆరోపిస్తున్నాయి. సెబీ అనుమతి లేకుండానే ఈ సంస్థ పెట్టుబడులను సేకరించే స్కీమ్‌ను ప్రారంభించిందని, మదుపుదారులను మోసగించిందని దర్యాప్తు ఏజెన్సీలు పేర్కొంటున్నాయి.

ఇటు ఎన్టీఆర్ మనమడు

(మొదటిపేజీ తరువాయి)

వెంకటేశ్వరరావు వైసీపీలో చేరడంతో విశాఖ రాజకీయ సమీకరణలో కూడా కొత్త మార్పులు చోటుచేసుకున్నాయి. దగ్గుబాటి కుమారుడు హితైష్ చెంచురామ్‌ను విశాఖ నుంచి వైసీపీ తరపున ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దించుతారని ప్రస్తుతం జోరుగా ప్రచారం సాగుతోంది. శ్రీభరత్‌ను ఢీ కొట్టే సత్తా హితైష్‌కే ఉందని జగన్ భావిస్తున్నారని తెలుస్తోంది. దీనికి అనేక కారణాలను కూడా చెబుతున్నారు. హితైష్ తల్లి దగ్గుబాటి పురంధేశ్వరి 2009 ఎన్నికలలో విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. అదే విధంగా అయిదేళ్ల పాటు కేంద్రమంత్రిగా కూడా కొనసాగారు. ఆమె హయాంలో విశాఖకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు సహజంగానే హితైష్‌ను విశాఖ ఎంపీగా పోటీ పెడితే పురంధేశ్వరి పలుకుబడి, వారసత్వం కచ్చితంగా కలసివస్తుందని వైసీపీ అధినాయకత్వం భావిస్తోంది. విశాఖలో దగ్గుబాటి కుటుంబానికి అనుబంధం చాలానే ఉంది. పురంధేశ్వరి కుమార్తె విశాఖలోనే స్థిరపడ్డారు. అలాగే, వారి బంధువులు కూడా ఇక్కడ ఉన్నారు. హితైష్ ఎన్టీఆర్ మనమడు కావడం కూడా మరో విధంగా ప్లస్ పాయింట్ అవుతుందని అంటున్నారు. విశాఖలో అధికంగాఉన్న ఎన్టీఆర్ అభిమానులు, బలమైన సామాజికవర్గం మద్దతు కూడా దక్కుతుందని అంచనా వేస్తున్నారు.

శ్రీభరత్ విషయానికి వస్తే ఆయన తాత ఎంవీవీఎస్ మూర్తి స్థానికంగా గీతం విద్యా సంస్థను ప్రారంభించడం, వుడా చైర్మన్‌గా పనిచేయడంతో పాటు, రెండు పర్యాయాలు విశాఖ ఎంపీగా కూడా సేవలు అందించారు. పార్టీలో సీనియర్ నాయకునిగా ఉన్నారు. దాంతో, తాత వారసత్వం, పలుకుబడి శ్రీభరత్‌కు శ్రీరామరక్ష అవుతాయని అదే విధంగా బాలయ్య అల్లుడు కావడం వల్ల ఇటు నందమూరి అభిమానుల సహాయ సహకారాలు కూడా మెండుగా ఉంటాయని ఊహిస్తున్నారు. మొత్తం మీద చూసుకుంటే ఈ ఇద్దరు యువకులు బరిలోకి దిగితే విశాఖలో పోరు ఏపీనే ఆకట్టుకునే అవకాశాలైతే పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. ఇక, శ్రీభరత్, హితైష్‌ల మధ్య బంధుత్వం చూస్తే ఇద్దరూ వరసకు అన్నదమ్ములు అవుతారు. దాంతో, ఇది అన్నదమ్ముల సవాల్‌గా అపుడే రాజకీయ వర్గాలలో వినిపిస్తోంది.



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి రాష్ట్ర మానవ వనరులశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర సమాచార, గృహనిర్మాణశాఖామంత్రి కాల్వ శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై సీఎం సమీక్షించారు.ఈ సమావేశంలో పలువురు జిల్లా ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.
-విశాఖపట్నం,న్యూస్‌లీడర్

సర్పంచ్‌గా గెలిచాక మూడోబిడ్డకు జన్మనిచ్చింది

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుకు సంతానం ఇద్దరి కంటే ఎక్కువగా ఉండరాదని ఎన్నికల కమిషన్ నిబంధనలున్నాయి. ఈ విషయంలో ఓ మహిళా నేత నిజంగానే అదృష్టవంతురాలు. ముందు సర్పంచ్ అయ్యారు. రోజుల వ్యవధిలోనే పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఆ వివరాలిలా ఉన్నాయి. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహిస్తున్నారు. తొలి విడత 21వ తేదీన, రెండో విడత ఎన్నికలు 25న జరిగాయి. మూడో విడత పోలింగ్ 30న జరగనుంది. జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం గువ్వలదిన్నెలో తొలి విడతలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. గువ్వలదిన్నె సర్పంచ్‌గా పోటీచేసిన మహాదేవి విజయం సాధించారు. ఆమె ఈనెల 27న ఓ పాపకు జన్మనిచ్చారు. ఇదివరకే ఇద్దరు సంతానం ఉన్నారు. అయితే ఎన్నికల సమయంలో ఆమె గర్భంతో ఉన్నప్పటికీ.. ఎన్నికలు జరిగే సమయానికి ఆమెకు సంతానం ఇద్దరే ఉండటంతో పోటీ చేసే



అవకాశం వచ్చింది. ఎన్నికల తరువాత మూడో కాన్పు కావడంతో సర్పంచ్‌గా ఆమె ఎన్నిక చెల్లుతుందని అధికారులు తెలిపారు. గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని మహాదేవి అన్నారు. ప్రజాసేవ చేసే అదృష్టం ఉన్న కారణంగానే ఎన్నికల తర్వాత మూడో బిడ్డకు జన్మనిచ్చానని హర్షం వ్యక్తం చేశారు. ఓవైపు ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించడం, మరోవైపు మూడో బిడ్డకు జన్మనివ్వడంతో ఆమె కుటుంబసభ్యులు సంతోషంగా ఉన్నారు.

సార్వత్రిక ఎన్నికలలో సీఈసీ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల నిర్వహణతో సంబంధమున్న అధికారులను సొంత జిల్లాల నుంచి బదిలీ చేయాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. లోక్ సభ, ఏపీ, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో సొంత జిల్లాల్లో పనిచేస్తున్న వారు, గత నాలుగేళ్ల కాలంలో మూడేళ్లు ఒకే దగ్గర పని చేస్తున్న అధికారులను వెంటనే బదిలీ చేయాలని సూచించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు ఉత్తర్వులు జారీ చేసింది.

29న పొన్నాడకు సన్మానం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని రావుగోపాలరావు కళాక్షేత్రంలో ఈ నెల 29వ తేదీన మంగళవారం ఉదయం 11గంటలకు మాడుగుల మండలం పొంగలిపాక గ్రామానికి చెందిన సంగీత మాస్టారు పొన్నాడ వెంకటరమణకు సువర్ణ హస్త కంకణంతో సన్మానించడం జరుగుతుందని శ్రీవెంకట సాయిరాం మ్యూజికల్ బ్యాండ్‌పార్టీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ కొణతాల జగన్నాథరావు నాయుడు (జగన్) హాజరవుతారని తెలిపారు.

10 శాతం రిజర్వేషన్

'ఓట్‌బ్యాంకింగ్' రాజకీయం

- చిత్తశుద్ధి వుంటే అందరికీ 8 లక్షల ఆదాయ పన్ను పరిమితి చేయాలి
- 31న పార్లమెంట్‌లో అన్ని పార్టీలు డిమాండ్ చేయాలి
- వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వి. వామనరావు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఓట్‌బ్యాంకింగ్ రాజకీయాలు కోసమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాకులా డుతున్నాయి తప్పా, చిత్తశుద్ధితో పాలన అందించడం లేదని వైఎస్ఆర్‌సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి.వి. వామనరావు పేర్కొన్నారు. తమ కార్యాలయంలో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకర్ల సమా వేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుపై ధ్వజమెత్తారు. ఇన్నాళ్లూ కాలయాపన చేస్తూ వచ్చిన బీజేపీ, టీడీపీ ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండడంతో ఓట్ బ్యాంకింగ్ కోసం పాకులాడుతున్నా యన్నారు. దేశంలో ప్రజలందరికీ సమన్యాయం అందించాల్సిన ప్రభుత్వాలు తమ మనుగడ కోసం తాపత్రయ పడుతున్నాయన్నారు. ఇందుకు ఉదాహారణగా కేంద్ర ప్రభుత్వం తాజా ప్రకటనేనని అన్నారు. ఎకనమికల్ వీకర్ సెక్షన్ (ఈవీఎస్) కింద 10 శాతం రిజర్వేషన్ ప్రకటించడం, వారి ఆదాయ పన్ను పరిమితిని 8 లక్షల రూపాయలుగా ప్రకటించడం గమనార్హమన్నారు. అయితే ఇక్కడ అన్ని వర్గాల వారిని పరిగణలోనికి తీసుకోలేదన్నారు. దాదాపు రెండున్నర లక్షల మంది ఆదాయపన్నులు చెల్లింపులో అన్యాయం జరుగుతున్నదన్నారు. 60 సంవత్సరాలు దాటిన వారికి 3 లక్షల రూపాయలు,, 80 ఏళ్లు దాటిన వారికి 4 లక్షల రూపాయలు, సేవింగ్స్‌పై లక్షా 50 వేలు రూపాయలు ఆదాయ పన్ను పరిమితిగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. మరీ ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు తీరని అన్యాయం జరుగుతున్నదన్నారు. నిజా యితీగా పన్ను చెల్లించేవారు మధ్యతరగతి ప్రజలేనని, వీరిలో ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులు సైతం వున్నా రన్నారు. అయితే వీరికి మాత్రం పరిమితం విధించడం వలన వీరంతా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికే ధరలు పెరుగుదల, ఇతరత్ర భారంతో తల్లిడిల్లుతున్న మధ్య తరగతి ప్రజలను మాత్రం ప్రభుత్వాలు పట్టించు కోకపోవడం విచాకరమన్నారు. వీరిని కూడా ఆదాయ పరిమితి 8 లక్షల రూపాయలుగా పరిగణలోనికి తీసు కోవాలని వామనరావు డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం బీజేపీ,టీడీపీ పడుతున్న తాపత్రా యాన్ని ప్రజ లంతా గమనించా రన్నారు. నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ నెల 31 వ తేదీన జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఓట్ ఆఫ్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ఈ విషయాన్ని పరిగణలోనికి తీసుకోవాలని, దేశవ్యాప్తంగా అందరికీ సమానంగా 8 లక్షల రూపాయలు ఆదాయ పన్నుపరిమితి వుండేలా అన్ని పార్టీలకు చెందిన ఎంపీలు కృషి చేయాలని వామనరావు కోరారు.లక్షా 50 వేల రూపాయలు సేవింగ్స్‌ను 3 లక్షల రూపాయలకు పెంచాలని, 60 ఏళ్లు దాటినవారికి 10 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వాలని, 80 ఏళ్లు దాటినవారికి 2 లక్షలు వరకు ఆదాయపన్నుపరిమితి చేయాలని కోరారు. ఈ విషయంలో వైఎస్ఆర్‌సీపీ ట్రేడ్ యూనియన్ తరుపున అవసరమైన డిమాండ్‌ను జాతీయ స్థాయిలో తీసుకువెళ్లనున్నట్టు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లి, ప్రజల మద్దతుతో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని వామనరావు హెచ్చరించారు.

సీఎంకి జాతీయ వెలమ యువత జేఏసీ కృతజ్ఞతలు

- వెలమ కార్పోరేషన్ జీవోను వెంటనే విడుదల చేయాలి
- రూ. వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయించాలి
- జేఏసీ నాయకులు లెక్కల శ్రీనివాస్, అప్పలనాయుడు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : బీసీల సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెలమ కార్పోరేషన్ ఇస్తున్నట్టుగా ప్రకటించడం పట్ల జాతీయ వెలమ యువత జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సోమవారం ఉదయం వీజే ఎఫ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్లసమావేశంలో జాతీయ వెలమ యువత జేఏసీ ప్రతినిధులు లెక్కల శ్రీనివాస్, డాక్టర్ ఎల్ఎన్ అప్పలనాయుడు, గాలి అన్వేష్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ తమ వెలమజాతి గోడును, బాధలను, పేదరికాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటుచేసి ముఖ్యమంత్రి ఆదుకున్నారన్నారు. అదే విధంగా ఇందుకు సంబంధించిన జీవోను కూడా త్వరితగతిన విడుదల చేయాలని వారు కోరారు. ఎన్నికలు మరో నెల రోజులు మాత్రమే గడువు వుండ డంతో కార్పోరేషన్ ఏర్పాటుకు జాప్యం లేకుండా వెంటనే జీవో విడుదల చేయడంతో పాటు, వెయ్యి కోట్ల రూపాయలు బడ్జెట్‌ను కేటాయించాలని వారు కోరారు. తక్షణమే చర్యలు తీసుకుంటే జాతీయ వెలమజాతి ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి రానున్న ఎన్నికల్లో అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తమ జేఏసీ తరుపున వినతిపత్రాన్ని అందచేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో చింతకాయల నరసింహామూర్తి, బండారు సతీష్‌కుమార్,గుడివాడ శివరాం, సీహెచ్ మోహన్, డాక్టర్ పద్మావతినాయుడు, ఉత్తరాంధ్ర వెలమ సంఘ అధ్యక్షులు నరవ రాంబాబు, జాతీయ వెలమజాతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గవర కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్

ముఖ్యమంత్రి ప్రకటనపై హర్షం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గవర కులస్థులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తానని ప్రకటించడం అభినందనీయమని జిపిసి ట్రస్టు ఛైర్మన్, గరవ ప్రపంచ ఛారిటబుల్ ట్రస్టు ఆడారి వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గవర కులస్థులను బీసీడి నుంచి బీసీ ఎకు మార్చాలని 2014 ఎన్నికల మానిఫేస్టోలో ప్రకటించిన విధంగా అమలు చేయాలని కోరారు. గవర కుల కార్పొరేషన్‌కు 10 ఎకరాలస్థలం అనకాపల్లి, అమరావతిల్లో కేటాయించాలన్నారు. తమ విజ్ఞప్తులతోను డిమాండ్లతోను కూడుకున్నవినతిపత్రాన్ని మంత్రి కె అచ్చింనాయుడుకు అందచేసినట్టు వెల్లడించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి బీసీ డి నుంచి బీసీ ఎ లో చేర్చడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారన్నారు. ప్రత్యేక గవర కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.



స్థానిక జీవీఎంసీ 37వ వార్డ్ అంబెడ్కర్ ఎస్టేట్ మున్సిపల్ స్కూల్ వద్ద అంతర్గత రోడ్ మెట్లకు (రైలింగ్)కు ఉత్తర నియోజకవర్గం ఎం ఎల్ ఏ పి.విష్ణు కుమార్ రాజు సోమవారం సుమారు 11.90 లక్షల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

'గవర కార్పొరేషన్' ప్రకటించడం పట్ల సర్వత్రా హర్షం

సీఎంకు కేంద్రగౌరీ(గవర) సేవా సంఘం కృతజ్ఞతలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : గవర కులస్తుల కోసం ప్రత్యేకంగా " గవర కార్పొరేషన్" ఏర్పాటుచేస్తున్నట్టు రాజమండ్రిలో జరిగిన 'జయహో బీసీ' సభలో ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల కేంద్ర గౌరీ (గవర) సేవా సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సంఘం అధ్యక్షులు ఆడారి అప్పారావు, ప్రధాన కార్యదర్శి కర్రి అచ్యుతరావు తదితరులు మాట్లాడుతూ గవర కార్పొరేషన్ ఏర్పాటుచేయడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గవర కులస్తుల్లో చాలా మంది పేదరికం అనుభవిస్తున్నారన్నారు. ఆర్ధికంగా, రాజకీయంగా, విద్య,సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడిపోయారన్నారు. తమ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ చాలా కాలంగా తమ సంఘం నాయకులు,ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్తునే వున్నామన్నారు. తమ వినతిని మన్నించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'జయహో బీసీ ' సభ సాక్షిగా గవర కులస్థుల కోసం ప్రత్యేకంగా ' కార్పోరేషన్' ఏర్పాటుచేస్తున్నట్టు ప్రకటించడంతో లక్షలాది మంది గవర కులస్తుల్లో ఆనందం వెల్లువెత్తిందన్నారు. తమ జీవితాలకు భరోశా ఇచ్చినట్టు అయిందన్నారు. ప్రత్యేక కార్పోరే షన్‌తో పాటు ప్రస్తుతం వున్న బీసీ–డి నుండి బీసీ – ఏ గా మార్చేందుకు, రాష్ట్ర రాజధాని అమరావతిలో కార్పోరేషన్ ఏర్పాటుకు 1000 గజాల స్థలం కేటాయించేందుకు హామీ ఇవ్వడం హర్షనీయ మన్నారు. వెంటనే గవర కార్పోరేషన్ జీవోను విడుదల చేయడంతో పాటు కార్యాలయాన్ని ప్రారంభించి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. ముఖ్యమంత్రి గవర కార్పోరేషన్ ప్రకటించే విధంగా అవసరమైన కృషి చేసిన శాసనసభ్యులు పెతకంశెట్టి గణబాబు, పీలా గోవింద సత్యనారాయణ, శాసన మండలి సభ్యులు బుద్ద వెంకన్నకు ప్రత్యేంగా తాము కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆడారి అప్పారావు, కర్రి అచ్యుతరావు పేర్కొన్నారు.ముమ్మందు గవర కులస్తుల సంక్షేమానికి, అభివృద్ధికి మరింత కృషిచేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో కేంద్ర గౌరీ(గవర) సేవా సంఘం పాలకవర్గ సభ్యులు,పలువురు నాయకులు పాల్గొన్నారు.



కార్పొరేషన్ల ప్రకటన బూటకం

బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ అసియేషన్

జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్కెళ్ల నాగమణి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని, కార్పొరేషన్ ప్రకటన అనేది బూటకమని, ఓట్లకోసమే కార్పొరేషన్స్ ఏర్పాటని, వీటి వల్ల ప్రజలకు ఎటువంటి లబ్ధి చేకూరదని ఏపీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్కెళ్ల నాగమణి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రజలను అభివృద్ధి వైపు నడిపిం చాలంటే ఖచ్చితమైన బడ్జెట్ కేటాయించాలన్నారు. ఒక గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల భూమి కేటాయించాలన్నారు. అప్పుడే నిజమైన అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్టు అవుతుం దన్నారు. ఇప్పటికే ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్స్ అనేక సంవత్సరాలుగా ఉన్నా వాటి ప్రయోజనాలు ఆవర్గ ప్రజలకు ఏమేరకు న్యాయం జరిగిందో చూస్తూనే ఉన్నా మని విమర్శించారు. బ్యాంకుల చుట్టు తిరగలేక, రాజకీయ దళారులను ప్రసన్నం చేసుకోలేక సతమత మవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో వివిధ బీసీ కులాలకు ముఖ్యమంత్రి ప్రకటించిన కార్పొరేషన్‌లు బీసీప్రయోజనం కంటే ఓట్ల ప్రయోజనాలే ముఖ్యమన్న విషయం తేటతెల్లమైం దన్నారు. తమ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులకు ఓట్లు వేయడం ద్వారా మద్యం, మాఫియా, ధనం కలిగిన దోపిడీ వర్గాలకు గుణపాఠం నేర్పినట్టు అవుతుందని సూచించారు. చౌకబారు తాయిలాల కోసం ఓట్లను నిరుపయోగం చేయవద్దని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలకు, ప్రజాస్వామ్య అభ్యు దయ వాదులకు మహిళలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగులు ధర్నా

- ఏడో రోజుకు చేరిన నిరవధిక సమ్మె
- సమస్యలు పరిష్కరించాలంటూ వినూత్న ప్రదర్శన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : చంద్రన్న చికిత్స ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా జీవీఎంసీ గాంధీ విగ్రహాం ఎదుట ఉద్యోగులు సోమవారం ధర్నా నిర్వహించారు. గత వారం రోజులుగా నిరసన దీక్షలు చేపడుతున్న ఉద్యోగులు ధర్నా చేసి ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మోకాళ్లపనై నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమానుద్దేశించి సంఘం నాయకులు ఖాసిమ్, పద్మావతి, రాజయ్య తదితరులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న 104 ఉద్యోగులకు 2018 మే ఒకటవ తేదీన సంఘం నాయకులు, ప్రభుత్వ అధికారులకు జరిగిన చర్చల్లో జీవో 151 ప్రకారం వేతనాలు వర్తింపచేస్తామని ముఖ్యమంత్రి



చంద్రబాబునాయుడు, ప్రిన్సిపల్ సెక్రటరీ అంగీకరించిందన్నారు. అయితే ఇప్పటి వరకు జీవో ప్రకారం వేతనాలు పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపైఅనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినప్పట్టికీ పట్టించుకోలే దన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలనే తాము గత వారం రోజులుగా ఆందోళన చేపడుతున్నామన్నారు. 104 సేవలను ప్రభుత్వమే నిర్వహించాలని, 2018, మే 1 వతేదీన ప్రభుత్వం ప్రతిపాదించిన ఆర్‌సీ నెంబర్ 3918/సీఎస్‌సీ/18 వేతనాలు నుండి చట్ట ప్రకారం పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగస్తుని వాటా మాత్రమే మినహాయించి జీవో 151 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. డీఏ రూ.150కు పెంచాలన్నారు. హెచ్‌ఎంవీ నిబంధనల ప్రకారం డ్రైవర్‌లకు,హెచ్‌ఎంవీ ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యో గులకు ఏజెన్సీ అలవెన్స్ ఇవ్వా లని కోరారు. సమస్యలు పరిష్క రించకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయ కులు కిషోర్, రమణ, కార్మికులు పాల్గొన్నారు.

వైసీపీ వినూత్న ప్రచారం



విశాఖపట్నం న్యూస్‌లీడర్ : దక్షిణనియోజక వర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు సనపల రవీంద్రభరత్ ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ 23వ వార్డు పరిధిలోని ఎవిఎన్ కాలేజీడౌన్, కొత్తరోడ్, పంజా జంక్షన్ పరిసరప్రాంతాల్లో వైసీపీ రూపొందించిన నవరత్నాలను వివరిస్తూ డాక్టర్ రమణమూర్తిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణనియోజక వర్గ వ్యాపారులు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకోవాలన్నా జీవితాలు అభివృద్ధి చెందాలన్నా రాజన్న రాజ్యం రావాలన్నారు. అందుకే ఈ వినూత్న ప్రయోగం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు అధ్యక్షులు మసిపోగు రాజు, పార్లమెంట్ జిల్లా సెక్రెటరీ సూర్యప్రసాద్, సిహెచ్ శివ, రాయితీ సురేష్, ఈశ్వరరావు, బుజ్జి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన 48గంటల నిరాహార దీక్ష

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఉత్తరాంధ్రా జిల్లా ఆరాధ్యదైవం సింహాద్రి అప్పన్న పంచగ్రామాల భూ సమస్యకై రైతులు చేపట్టిన 48 గంటల నిరాహారదీక్ష ముగిసిందని ఉత్తరాంధ్రా అభివృద్ధి వేదిక ప్రదాన కార్యదర్శి అజయ్ శర్మ అన్నారు. అరంతరం దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారానికై ఛలో అమరావతి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ప్రజారైతుసంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ సింహాచలం భూసమస్యను సృష్టించింది స్వామీజీ లనే అపోహను తెలుగు దేశం ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఈ సమస్యకి స్వామీజీలకు ఎటువంటి సంబంధంలేదన్నారు. ఉద్దేశపూర్వకంగానే సమస్యను క్లిష్టతరం చేస్తోందని ఆరోపించారు. అనేక సంవత్సరాలుగా ట్రస్టుబోర్డు వేయకుండా అధికారులచేత నియంతపాలన చేయిస్తోందని విమర్శించారు. ట్రస్టుబోర్డు వేసే ప్రజలకు రైతులకు భూములవిషయంలో జవాబుదారీతనం ఉంటుందన్నారు. తక్షణమే ఓ జీవో తీసుకొచ్చి సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమం మరింత తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.

సీపీఎస్ రద్దుపై నిర్ణయం ప్రకటించాలి

ఎపీ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జనవరి 30న జరుగనున్న రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుపై నిర్ణయం తీసుకోవాలని ఎసీ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అమరావతి రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు లక్షా ఎనభై ఆరువేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్య అయిన సీపీఎస్ ను రద్దు చేయాలని గడచిన నాలుగేళ్లుగా ఉపాధ్యాయ సంఘాలు పోరాటాలు చేస్తున్నా యన్నారు. ఈ సీపీఎస్‌పై ప్రభుత్వం కమిటీని నియమించిన విషయాన్ని గుర్తుచేహారు. కమిటీలతో కాలయాపన జరుగుతున్న కారణంగా ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలోఉంచుకుని సీపీఎస్ విధానం రద్దుకు తగు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖలో నూతన ఆర్జేడీ కార్యాలయం...

ఉత్తరాంధ్రా పరిధలోగల శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం(జోన్ 1) కు నూతనంగా ప్రాం తీయ విద్యాశాఖ సంయుక్త సంచాలకుని కార్యాలయం ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయడం హర్షణీయమన్నారు.విశాఖలో ఆర్జేడీ కార్యాలయం ఏర్పాటుచేయాలని సంఘం తరుపున పలుమార్లు విజ్ఞప్తులు చేసామన్నారు. ఈ కార్యాలయం వల్ల మూడు జిల్లాల ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

సీతారాంకు గౌరవ డాక్టరేట్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : బాలల హక్కుల సంరక్షణ, సంక్షేమానికి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న ఎనలేని సేవలకు గుర్తింపుగా బెంగుళూరుకు చెందిన ఏక్ట్స్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనుబంధ సెయింట్ పాల్స్ థియోలాజికల్ కాలేజీ యాజమాన్య, చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్‌ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతా రాంకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సంద ర్భంగా సోమవారం స్థానిక ట్రినిటీ లూథరన్ చర్చి ఆవ రణలో కళాశాల ఆరవ స్నాతకోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి సెంచూరియన్ విశ్వ విద్యాలయం వీసీ ఆచార్య జిఎస్ఎన్‌రాజు, ముఖ్య ప్యాట్రన్ ఎఇఎస్‌సి బోర్డ్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ బి రత్న ప్రభాకర్, ఏపీ ఉన్నతన విద్యామండలి మాజీ వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ పి విజయ ప్రకాష్, ఏపీ ల్యాండ్ అక్విజేషన్ రెహబిలిటేషన్–రి సెటిల్‌మెంట్ అథారిటీ విశాఖ రీజియన్ ప్రొసీడింగ్ ఆఫీసర్, న్యాయమూర్తి వి జయసూర్య, క్రిష్ణ గోదావరి డయాసెస్, చర్చ్ఆఫ్ సౌత్‌ఇండియా, బిషప్, రెవరెండ్, టి జార్జి కొర్నిలియస్, బిషప్ వి స్టివెన్, కళాశాల సంప్ర దాయ దుస్తులు, కండువా వేసి ఘనంగా సత్కరించారు. సభికుల హర్షధ్వానాల మధ్య గౌరవ డాక్టరేట్‌ను అందచేశారు. సెయింట్‌పాల్స్ ధియోలాజికల్ కాలేజీ డైరెక్టర్– ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎన్ పాల్‌మాట్లాడుతూ బాల్య వివాసాల నిలుపుదల చేయడంలోను, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాలల హక్కుల సంరక్షణ, సంక్షేమానికి లెక్కకు మించి కష్టనష్టాలనరు సైతం ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని వీరోచితంగా విజయాలు సాధిస్తున్నందుకుగాను గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. అవార్డు గ్రహీత సీతారాం మాట్లాడుతూ బాలల ప్రేమ ఆప్యాయతలు, తమ ఫోరం, రాష్ట్రసభ్యులు అందించిన సేవలే ఈ డాక్టరేట్ ప్రతిభను అందించాయన్నారు. ఈ అవార్డు స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధరాష్ట్రాలకుచెందిన వివిధరంగాల సేవకులు, మహోన్నత వ్యక్తులు గౌరవ డాక్టరేట్‌లు అందుకున్నారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గం

నిన్ను నమ్మం బాబు

ఎన్. ఏ. డి. (న్యూస్ లీడర్) : వైస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమ న్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో నిన్ను నమ్మం బాబు కార్యక్రమం సోమ వారం జరిగింది. ఈ మేరకు బైక్, కార్ల తో భారి ర్యాలీ గా విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయం నుండి మహారాణి పార్లల్, కంచరపాలెం, ఊర్వశి, అంబెద్కర్ నగర్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు హామీలను పక్కన పెట్టి ఆంధ్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసి నడ్డి విరిచారని ఆయన ఎద్దేవా చేశారు. పథకాల పేరుతో ఎన్నో కోట్ల రూపాయలు ఆర్జించి పచ్చ చొక్కాలు వేసుకున్న నాయకులకి తప్ప ఆ పథకాలు వేరొకరికి ఏవిధంగా కూడా ఉపయోగంగా లేకుండా ఉన్నాయని



అన్నారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో 600 వరకు చంద్రబాబు ఎలక్షన్ మ్యానిఫెస్టులో హామీలిచ్చారు. వాటిని ఇప్పుడు మరచి తుంగలో తొక్కారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరవాత మొదటి సంతకం డాక్రా రుణమాఫీ చేశామని డబ్బా కొట్టుకుంటున్నారు.

ఈ కార్యక్రములో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆళ్ళ శివ గణేష్, చళ్ళ ఈశ్వరరావు, సేనాపతి అప్పారావు, కె.వి.బాబా, ముత్యం సూర్యారావు, సారిపల్లి గోవింద్, దుప్పల పూడిశ్రీనివాస్, పైడి రమణ, కట్టుమూరి సతీష్, సిహెచ్.ఈశ్వరరావు, షేఖ్.బాబ్జీ, కె. చిన్నా, నాంభాల్ల ఈశ్వరరావు, సాడీ పద్మా రెడ్డి, వై.సిద్ధార్ధ్ రాజు, బి. గోవింద్, ఎల్ గణపతి, యస్.ఎ.స్వామి, జి.కృపా, యస్.సురేష్, యస్.బుల్లిబాబు, చిరంజీవి, బాబ్ జాన్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం,
ఉత్తరాయనం,
హేమంత ఋతువు
పుష్య మాసం
బహుళ పక్షం

నవమి మ. 2-42 వరకు
విశాఖ మ. 3-13 వరకు
వర్జ్యం సా. 7-29 నుండి 9-11 వరకు
దు.ము: ప. 8-41 నుండి 9-35 వరకు
పు.దు.ము. రా. 10-40 నుండి 11-46 వరకు
రా.కా. మ. 2-42 నుండి 4-24 వరకు

తమ్ముళ్ల అతి తెలివి


ఈ మధ్యకాలంలో తెలుగుదేశం నేతలు, ముఖ్యంగా ఏపీ మంత్రులు రాస్తున్న లేఖలు గమనిస్తున్నారా? వారు ఎవరికి లేఖ రాస్తున్నారో తెలుసా? ప్రతిపక్ష నేత జగన్‌కు.. ఏమని రాస్తున్నారు.. ఆ సమస్య పరిష్కారం కాలేదు.. ఈ సమస్య ఇలా అయింది.. తెలంగాణ, ఏపీ మధ్య ఈ తగాదాలు వచ్చాయి.. ఇలా రాస్తున్నారంటే అర్థం ఏమిటంటే వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిపోయారని, ఆయనను విమర్శించడానికి ఈ సమస్యలతో లేఖలు రాస్తున్నారన్న అభిప్రాయం కలిగేలా ఆ ఉత్తరాలు ఉంటున్నాయి. తెలుగుదేశం నేతల తెలివితక్కువ తనానికి అది ఒక నిదర్శన మనుకోవాలి. లేకుంటే అతి తెలివి అయినా అయి ఉండాలి. గతంలో ఎన్నడూ అధికార పార్టీలో ఉన్నవారు ముఖ్యమంత్రి కాని, మంత్రులు కాని ప్రతిపక్ష నేతకు ఇలా లేఖలు రాయలేదు. మహా అయితే తాము ఈ పనులు చేశాం.. ఈ పనులు ఇంకా ఉన్నాయి.. ఈ సమస్యలు ఇలా ఉన్నాయి.. అని ప్రజలకు బహిరంగ లేఖలు రాసేవారు. ప్రతిపక్షంలో ఉన్నవారు ముఖ్యమంత్రిని ఉద్దేశించి ఆయా అంశాలపై లేఖలు రాస్తుంటారు. కాని ఏపీలో రివర్స్ నడుస్తోంది. తద్వారా ఏపీ ప్రభుత్వం విఫలం అయిందని స్వయంగా మంత్రులే ఒప్పుకుంటున్నారన్నమాట. ఉదాహరణకు తాజాగా మంత్రి కొల్లు.రవీంద్ర రాసిన లేఖనే తీసుకుందాం.. అందులో ఆయన ఏమిరాశారు.తెలంగాణ, ఏపీల మధ్య ఉన్న విభజన సమస్యలు తీరకపోవడానికి కారణం కేసీఆర్ అని ఆరోపించారు. అంతవరకు అభ్యంతరం లేదనుకుందాం. తొమ్మిది, పది షెడ్యూల్ సంస్థల ఆస్తుల విభజన తదితర అంశాలలో ఏపీకి అన్యాయం జరుగుతోంది.. దానికి కారణం టీఆర్ఎస్ అని వారు చెబుతున్నారు. ఏపీ విద్యార్థులకు నష్టం జరిగింది.. ఇలా పలు అంశాలు రాశారు. మరి ఇంతకాలం అధికారంలో ఉన్నది ఎవరు? గవర్నర్ వద్దకు రెండు రాష్ట్రాల తరపున మంత్రుల కమిటీలు వెళ్లినప్పుడు ఎందుకు వారు నోరు విప్పలేదు?సీనియర్ మంత్రి యనమల రామకృష్ణుడు ఆద్వర్యంలోనే గవర్నర్ వద్ద భేటీ అయ్యారు కదా.. అంతదాకా ఎందుకు అనంతపురంలో మంత్రి పరిటాల సునీత కుమారుడు వివాహానికి కేసీఆర్ వెళ్లినప్పుడు ఎక్కడలేని హడావుడి చేసింది తెలుగుదేశం నేతలే కదా.. అప్పుడు ఈ విభజన సమస్యలు కాని, హైదరాబాద్‌లో యువతకు అన్యాయం జరుగుతున్న విషయం కాని ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రులకు గుర్తులేదా? ఇప్పుడు టీఆర్ఎస్ నేతలను ఏపీలో ఉన్న టీడీపీ నేతలు బంధువులైనా కలవవద్దని ఆదేశిస్తున్న చంద్రబాబు నాయుడు అనంతపురం వద్ద వేచి ఉండి మరీ కేసీఆర్‌తో ముచ్చట్లు చేశారే. హైదరాబాద్‌లో యువతకు అన్యాయం జరుగుతోందన్న విషయం చంద్రబాబుకు తెలిసినా అలా ఎందుకు కేసీఆర్‌కు స్వాగతం పలికారు. రాజధాని శంకుస్థాపనకు స్వయంగా కేసీఆర్‌ను ఆహ్వానించారే. ఆంధ్రాద్రోహి అయితే రాజధాని శంకుస్థాపన శిలాఫలకంపై కేసీఆర్ పేరు కూడా ఎందుకు చెక్కించారు? అసలు ఆంధ్రులకు ద్రోహం చేసింది ఎవరు? కేసీఆరా? చంద్రబాబు నాయుడా? హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా పదేళ్ల వరకు అవకాశం ఉంది కదా.. ఆ ఉద్దేశంతోనే కదా.. వందల కోట్ల రూపాయలు ఖర్చుచేసి హైదరాబాద్ సెక్రటేరియట్, సీఎం ఛాంబర్, చంద్రబాబు ఇళ్లు, లేక్‌వ్యూ అతిథి గృహాలు వంటివాటిని రిపేరు చేయించారే.కాని ఓటుకు నోటు కేసులో పట్టుబడి రాజీఫార్ములా కింద కేసీఆర్ చెప్పినట్లు హైదరాబాద్ వదలి వెళ్లిపోయి ఆంధ్రుల పరువుతీసింది చంద్రబాబే కదా?. మరి కేసీఆర్‌ను తప్పు పడతారేమిటి? ఆ తర్వాత కేసీఆర్ పిలవగానే యాగానికి వెళ్లి వచ్చారే? రాజధానిలో కేసీఆర్‌కు మంచి విందు ఇవ్వడానికి చూపిన శ్రద్ధ విభజన సమస్యలపై ఎందుకు చర్చించలేదు?

విజ్ఞాన సభలో..అజ్ఞానమా?

మానవ కళ్యాణానికి తోడ్పడేది శాస్త్ర విజ్ఞానం. శాస్త్ర విజ్ఞానం అభివృద్ధికాకముందు ప్రపంచమంతా అంధకారం ఆవహించి వుండేది. 16,17 శతాబ్దాల్లో చోటుచేసుకున్న పునర్వి కసనోద్యమంతో ఐరోపా దేశాలు ఆ అంధకారం నుండి బయటపడ్డాయి. కోపర్నికస్, గెలీలియో, లాప్లాస్ లాంటి మహామహులు తమ ప్రయోగాల ఆధారంగా, చర్చి, క్రైస్తవమత బోధనలకు విరుద్ధంగా భూమిచుట్టూ సూర్యుడు కాదు, భూమియే సూర్యుని చుట్టూ తిరుగుతూ ఉందని సిద్ధాంతీకరించారు. దానికి ఆనాటి చర్చి మరియు ఆ దేశాల్లోని ప్రభుత్వాలు కలిసి వారిని జైలుపాలు చేశాయి. అయినా శాస్త్ర విజ్ఞానం మరింత వేగంతో ముందుకు పోయింది. అప్పటివరకు గుడ్డిగా నమ్మిన ప్రతి విషయాన్ని ప్రశ్నించడం ప్రారంభమైంది. హేతువు కందని ప్రతి విషయాన్నీ చెత్తబుట్టలోకి నెట్టివేశారు. ఆ వరవడిలోనే న్యూటన్ గురుత్వాకర్షణ సిద్ధాంతం వునికిలోకి వచ్చింది. అట్లాగే ప్రకృతిలోని సకల జీవరాశులు బైబిల్ లో చెప్పినట్టుగా ఒక వారంలో సృష్టించబడలేదని, లక్షలాది సంత్సరాల పరిణామ క్రమంలో భాగంగా కోటాను కోట్ల వైవిధ్యభరి తమైన జీవరాశులు ఉద్భవించాయని డార్విన్ రుజువు చేసాడు. యిలాంటి ఆవిష్కరణలతో ప్రపంచం గొప్ప ముందడుగు వేసింది.

ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని పలుదేశాలపై పాశ్చాత్య దేశాలు పై చేయి సాధించానికి మూలం వారి పునర్వికస నోద్యమమే. మనదేశంలో కూడా పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానానికి బీజాలు పడివుంటే, ఐరోపా దేశాలకంటే ముందే యీ వికసనోద్యమం మన దేశాలలో ప్రారంభమై వుంటే, యిక్కడ కూడా మనం మతమౌఢ్యాన్ని ప్రశ్నించగలిగి వుంటే, మనం కూడా హేతుబద్ధంగా ఆలోచించటం ప్రారంభించి వుంటే మన బుర్రలకు పట్టిన బూజు కూడా వదిలి వుండేది. యిక్కడా వ్యవసాయ పారిశ్రామిక రంగాలు విస్తరించి వుండేవి. అప్పుడు బ్రిటీష్ వాళ్లకు మనలను వోడించటం సాధ్యమయ్యేది కాదు. మనకు 200సంవత్సరాల బానిసత్వం తప్పి ఉండేది.

స్వాతంత్ర్య పోరాటంలో అన్ని వర్గాలు, కులాలు ఏకమయ్యాయి. కాబట్టే విధిలేక బ్రిటీష్ వాళ్లు దేశాన్ని వదలి వెళ్లిపోవలసి వచ్చింది. అందరూ పోరాటంలో పాల్గొన్నారు. కాబట్టి స్వాతంత్ర్య ఫలాలు అందరికీ దక్కాల్సిన పరిస్థితి యేర్పడింది. అయినా పాలక వర్గాలు పేద ప్రజానీకానికి మడులు,మాన్యాలు యివ్వకపోయినా వారు రచించిన రాజ్యాంగం అందరికి సామాజిక, రాజకీయ సమానత్వాన్ని పంచి పెట్టింది. ఆ విధంగా రాజ్యాంగం మనుధర్మాన్ని కొంతమేరకు వెనక్కు నెట్టగలిగింది. అయినా మన సామాజిక చైతన్యంలో



అది నేటికీ ఒక భాగంగానే మిగిలిపోయింది. తాత్కాలికంగా వెనకడుగు వేసినా తగిన సమయం కొరకు యింతకాలం అది యెదురు చూస్తూనే వుంది. భారత రాజకీయ రంగంలో యీ మధ్య మతోన్మాద, తిరోగమన వాదులది పైచేయి కావటంతో మనుధర్మం చెలరేగిపోతూ వుంది. మనుధర్మానికి వ్యతిరేకమైన హేతువాదం, శాస్త్ర విజ్ఞానం, అభ్యుదయ భావాలపై యెదురు దాడి ప్రారంభమైంది.

యీ నేపథ్యంలో పంజాబు రాష్ట్రంలోని జలంధర్ పట్టణంలో గతవారం 106వ యిండియన్ సైన్సు కాంగ్రెస్ జరిగింది. దానిలో కొందరు శాస్త్రజ్ఞులు చేసిన ప్రసంగాలు, వారు సమర్పించిన పత్రాలను చూసి విజ్ఞాన ప్రపంచం విస్తు పోయింది. సభకు హాజరైన అనేక మంది స్వదేశీ,విదేశీ ప్రతినిధులు నవ్వుకున్నారు. శాస్త్ర విజ్ఞానమంతా భౌతిక ప్రపంచాన్ని గురించే. భౌతిక ప్రపంచాన్నే, ప్రకృతినే శాస్త్రజ్ఞులు అధ్యయనం చేస్తారు. ప్రకృతి రహస్యాలను వెలికి తీస్తారు. మన జీవితాలలో వెలుగులు నింపుతారు. అక్కడ విశ్వాసాలకు తావులేదు. అయినా మనువాదులు ఆ మహాసభలో తమ నమ్మకాల గురించే మాట్లా డారు. తాము చెప్పిన వాటికి వారు రుజువులేమీ చూపలేదు. రుజువు లేని విషయాలకు శాస్త్ర సమ్మతం వుండదు. ఉదాహరణకు ప్రఖ్యాత ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్‌గా వున్న ప్రొబబ నాగేశ్వరరావు. ఆయన రసాయనిక శాస్త్రజ్ఞుడు. ఆయన కౌరవులు టెస్టు ట్యూబ్‌బేబీలని చెప్పాడు. దీనికి రుజువులు అవసరంలేదా? రామాయణ కాలంలోనే గైడెడ్‌మిసైల్స్ వున్నాయట. రావణాసు రుడికి 24 రకాల విమానాలు, యుద్ధ విమానాలు ఉన్నాయట. లంకలో విమాన స్థావరాలు యెన్నో వున్నాయట. అట్లాగైతే యుద్ధంలో రావణుడిని ఓడించిన రామునికి ఎన్ని విమానాలుండాలి? వుంటే వాళ్ల మధ్య నేలమీదనే కాక వైమానిక యుద్ధం కూడా జరిగిందా? ఆ యుద్ధంలో మనకు కన్పించే ఆయుధాలు విల్లంబు, గద, కత్తి, డాలు మాత్రమే. వాళ్లు విమానాలు వాడారని చారిత్రక పరిశోధనలలో యేమైనా బయట పడ్డాయా? బయటపడితే మహాసభలో ఆ పరిశోధనల గురించి చెప్పి వుండవచ్చును, కదా! రుజువులు లేవు కాబట్టే చెప్పలేదు. అతని కంటే ఘనుడు ఆచంటమల్లన్న అన్నట్టు ఆ ప్రక్కనే తమిళనాడుకు చెందిన శాస్త్రవేత్త కె.జె. క్రిష్ణన్ మరింత ముందుకు పోయి ఐన్‌స్టీన్, న్యూటన్‌లు అసలు శాస్త్రవేత్తలే కాదు పొమ్మన్నాడు. వారికంటే తానే మేలైన శాస్త్రవేత్తనని చెప్పుకున్నాడు. జాతీయ అభిమానం వుండవలసిందే. కానీ దురభిమానం తగదు కదా? ఆ శాస్త్రజ్ఞుల ఆవిష్కరణలు సార్వజ నీనాలు. వాటి ప్రయోజనం పొందని మానవ మాత్రుణ్ణి మొత్తం మానవ ప్రపంచంలో ఒక్కరినైనా చూపగలరా? వారి ఆవిష్కరణలు లేకపోతే మానవ సమాజం యేదశలో వుండేది? పాశ్చాత్య ప్రపంచం చర్చి యేలుబడిలోను, మన దేశం మనుధర్మ శాస్త్రం యేలుబడిలోను వుండేవి.

మన ప్రధాని మోడీ కూడా యేమీ తక్కువ తినలేదు. పురాణ కాలంలోనే మన దేశంలో ప్లాస్టిక్ సర్జరీ వుండేదని, వినాయకుడికి ఏనుగుతలను అతికించారని చెప్పారు. మరొక బీజేపీ ముఖ్యమంత్రి ఆ కాలంలోనే యింటర్‌నెట్, వై.ఫై సౌకర్యాలు వున్నాయని శెలవిచ్చాడు. వీరిని మించిన మరొకాయన పులిచర్మం మీద యోగా చేస్తే ముసలితనం రాదని చెప్పాడు. మంచిదే. ఆయన చేసి చిరంజీవి అయితే మనమూ వారు చెప్పే దానిని నమ్మటమే కాదు, ఆచరిస్తాం కూడా. అయితే, సాపేక్ష సిద్ధాంతం ప్రకారం కాంతి వేగంతో ప్రయాణించగలిగిన వారు చిరంజీవు లౌతారు. ఆ వేగంతో ప్రయాణించే వారికి కాలం స్థంభించిపోతుంది. కాబట్టి అలాంటి స్థితిలో యే వయసువాళ్లు ఆవయసులోనే వుండిపోతారు. కాబట్టి వారు చిరంజీవులు. కాని ఆవేగాన్ని అందుకోవటం అసాధ్యం. రాకెట్టు శక్తిని యెంత పెంచినా దాని వేగాన్ని కాంతివేగానికి దగ్గరకు కూడా తీసుకపోలేము. కాని వీరి పులిచర్మం మనలను కాంతివేగంతో తీసుక పోతుందా!?

ఇదంతా వారికి తెలియక కాదు. శాస్త్ర విజ్ఞానానికి మూలం హేతువు. ప్రశ్న. కాని మనువాదం ప్రశ్నించటానికి, హేతువాదానికి బద్ధశత్రువు. కాబట్టి యీ విజ్ఞాన శాస్త్రాలను, వాటికి పునాది అయిన హేతుబద్ధ ఆలోచనను వాటికి అండగా వుండే ప్రగతిశీల శక్తులను దెబ్బ కొట్టకుండా మనుధర్మం మరలా నిలదొక్కుకోలేదు. మనుధర్మం యేమేరకు వెనక్కు కొట్టబడిందో ఆ మేరకు సామాజిక అభివృద్ధి, దానితో పాటు కొంతమేరకైనా బడుగు,బలహీన వర్గాలు, కులాల అభివృద్ధి సాధ్యపడింది.

కాబట్టి యీ పురోగమనాన్ని ఆపకపోతే, యీ ప్రగతిశీల శక్తులు మరింత బలపడతాయని వారికి తెలుసు. కాబట్టే వారు యీ పురోగామి శక్తులకు వ్యతిరేకంగా భావజాల రంగంలో సర్వం ఒడ్డి పోరాడుతున్నారు. భౌతికదాడులకూ పూనుకొం టున్నారు. గోరక్షణ పేరుతో నరమేధం సృష్టిస్తున్నారు. కులాల పరంగా ప్రజలను చీల్చి గతంలో ఆధిపత్యం చెలాయించారు. మరలావారు యిప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు.

- సి.సాంబిరెడ్డి

ప్రతి గృహం నిత్యాగ్నిహోత్రమే

హోమం, యజ్ఞాలు ఒకప్పుడు దేవతలు చేసేవారు. ఆ తరువాత రాజ్యం సుభిక్షంగా ఉండటం కోసం రాజులు ప్రజలయొక్క మేలుకోరి, రాజ్యం సదా పచ్చగా పాడిపంటలతో ఉండాలని, కరువుకాటకాలు రాకూడదని చేసేవారు. రానురాను యజ్ఞయాగాదులు, హోమాలు నిర్వహించడం చాలా తక్కువయింది. ఎక్కువగా దేవాలయాల్లో పండుగలు, పుణ్యదినాల్లోనే చేయడం చూస్తున్నాము. హోమాలు, యజ్ఞయాగాదులంటే పెద్దఎత్తున వ్యయంతో కూడుకున్నవి. సాధారణ మానవుడు వీటిని చేయడం కొంచెం కష్టమే అయినప్పటికీ వారికున్నటువంటి కీడు తొలగిపోయి ఆయురారోగ్యాలతో, కీర్తి సంపదలతో విలసిల్లాలని కొంతమంది హోమాలు చేస్తున్నారు. ఇలా హోమాలు నిర్వహించినపుడు బ్రాహ్మణులతోపాటు నల్గురికి చుట్టాలు, బంధువులు, ఆత్మీయులు, అన్నార్థులకు భోజనం కడుపునిండా పెట్టడం ఆచారం. అన్నదానం చేయడం అనేది హోమాలు, యజ్ఞయాగాదులు చేసిన దానిలో సగం పుణ్య కార్యం. అందుకే "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అంటాము. ప్రతి మనిషీ కూడా ఆకలితో ఎదురు చూడకుండా ఏ పూటకాపూట (రెండు పూటలు) అన్నం తిన్నట్లయితే (దొరికినట్లయితే) జీవితంలో సగం ఇబ్బందులు తొలగి ఎంతోకొంత సాధించినట్లే. అంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత, పవిత్రత అన్నప్రసాదానికుంటుంది. హోమాలు, యజ్ఞయాగాదులు జరిపించి అన్నదానాలు చేసినట్లయితే ఆ పరమాత్మునికి నైవేద్యం పెట్టి ఆయన ఆకలి తీర్చినట్లే. ఇక చెప్పుకుంటూపోయినట్లయితే ప్రతి ఇల్లూ ఇక నిత్య అగ్నిహోత్రమే అవుతుంది. ఎందుకంటె నిత్యం ప్రతీ ఇంట్లో వంట చేయడానికి పొయ్యి వెలిగిస్తూనే ఉంటారు. అన్నదానం చెయ్యడం చాలా గొప్పదే అయితే ఒక స్త్రీ ప్రతిరోజూ వంటచేసి భర్తకు, పిల్లలకు, కుటుంబ సభ్యులకు, చుట్టాలు, బంధువులు, పండుగలు, పర్వదినాల్లో వచ్చే అతిథులకు, అన్నార్థులకు, సాధువులకు భోజనం వండిపెట్టే శక్తి స్త్రీకే ఉంటుంది. యజ్ఞయాగాదులు, హోమాలు చేసినంతటి పుణ్యం, వేద మంత్రోచ్చారణ చేసినంత పుణ్యం వస్తుంది. వంట చేసేప్పుడు శుచి, శుభ్రతలు పాటించాల్సి వుంటుంది. మైల అంటకూడదు. ఇంకా కొన్ని కుటుంబాల్లో మడికట్టుకుని మరీ వంటలు చేస్తుంటారు. మనం తినే ప్రతీది దైవప్రసాదమే. దైవప్రసాదంగానే భావించాలి. అలాంటి పవిత్రమయిన వంటను స్త్రీలు బహిష్టు సమయాల్లో చేయరాదు. చేసినప్పటికీ ఎవరికీ అంటే సాధువులు లాంటి వారికి పెట్టరాదు. వీలయితే మగవారు ఆ రోజుల్లో వంట చేస్తే మంచిది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో నూటికి అరవై నుంచి డెబ్భై శాతం మందికి వంటచేయక తప్పటం లేదు. ఇప్పటికీ ఉమ్మడి కుటుంబాల్లో పెద్దవారు బహిష్టువచ్చిన స్త్రీలను వంట చేయనివ్వరు. అలా చెయ్యడం కాస్త ఇబ్బందిగానే ఉంటుంది.

దిన ఫలాలు

మంగళవారం -29-1-2019

మేషం: ఆశ్చర్యకరమైన విషయాలను తెలుసుకుంటారు. ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం.

వృషభం: మిత్రులతో సంతోషంగా గడుపుతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి. ఉద్యోగులకు అనుకోని పదోన్నతలు.

మిథునం: ఉద్యోగయత్నం ఫలిస్తుంది. విలువైన వస్తువులు, ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. పలుకుబడి పెరుగుతుంది. ప్రముఖుల నుంచి ఆహ్వానాలు.

కర్కాటకం: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. సన్నిహితుల నుంచి కీలక సమాచారం అందుతుంది.

సింహ: రుణాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

కన్య: కుటుంబంతో సంతోషంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుంచి బయటపడతారు. ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తిచేస్తారు.వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

తుల: దూరపు బంధువులతో కష్టసుఖాలను పంచుకుంటారు. పరపతి పెరుగుతుంది. కొత్త వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

వృశ్చికం: చేపట్టిన పనులు చకచకా సాగుతాయి. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

ధనుస్సు: ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది. అనుకోని విధంగా లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

మకరం: రుణ ఒత్తిడి నుంచి బయటపడతారు. ముఖ్యమైన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. అనారోగ్య సమస్యల నుంచి బయటపడతారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

కుంభం: కుటుంబ సమస్యల నుంచి బయటపడతారు. విలువైన వస్తువులు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు. సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి.

మీనం: బంధువులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

సేవాభావం.. ఆమె వారసత్వ సంపద..



చిన్నప్రాయంలోనే శరణార్థులను చూసి చలించింది. అనాథలను అక్కున చేర్చుకుంది. అప్పుడే సొంత ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతో మంది కన్నీళ్లు తుడుస్తున్నది ప్రసన్న బండారి. మహిళల, పిల్లల సంక్షేమంలో ఆమె కృషికి జమ్నా లాల్ బజాజ్ అవార్డు పొందింది. కోల్‌కతాకు చెం దిన ప్రసన్న 1934లో జన్మించింది. తండ్రి సామా జిక కార్యకర్తగా ఉండేవారు. దీంతో ఆమె చిన్న ప్పటి నుంచే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేది. అలా అమె బాల్యం గడిచింది. అప్పుడే జరిగిన బెంగాల్ విభజనలో శరణార్థుల కష్టాలు ఆమెను కలిచి వేశాయి. అత్యంత ప్రమాదకరమైన పరిస్థి తులను చూసింది. సామాజిక బాధ్యతగా మరింత పని చేయాల్సి వచ్చింది. అనాథ శిశువులను, నిరాశ్రయులైన పిల్లలను చేరదీసింది. బాలికలకు, మహిళలకు, వృద్ధులకు ఎనలేని సాయం అందించింది. ప్రస్తుతం ఆమెకు 85 యేండ్లు. 55 ఏండ్లుగా సామాజిక సేవకు ఆమె అంకితమైంది. చిల్డ్రన్ హోమ్స్, ఓల్డేజ్ హోమ్స్ ఏర్పాటు చేశారు. మొదట 20 నుంచి 40 మంది పిల్లలతో స్థాపించిన చైల్డ్ హోం ప్రస్తుతం 450 మందితో నడుస్తున్నది. దీంతో వారికోసమే ఓ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసింది. 8 నుంచి 18 యేండ్ల అనాథ పిల్లలను చేరదీసి వాళ్లకు ప్రేవ ను పంచింది. బాలికలకు, బాలురకు వేర్వురుగా ఆశ్రయం కల్పించి విద్యాబుద్ధులు నేర్పింది. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న గృహహిం స ఆమెను కదిలించింది.

దాని కోసం ఫ్యామిలీ కౌన్సె లింగ్ సెంటర్లు ఏర్పాటు చేసింది. అలా సుమారు 3500 సమస్యలను పరిష్కరించింది. ఇలా కౌన్సెలింగ్ చేసి కుటుంబాలను కలుపు తున్నది. అందరికీ అండగా ఉంటున్న ప్రసన్న తన జీవి తాన్ని సేవకు అంకితం ఇచ్చినందుకు సంతోషిస్తున్నది.

చరిత్రలో ఈరోజు -29



అంతర్జాతీయ పజిల్స్ దినోత్సవం.

1901 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు మరియు పార్లమెంటు సభ్యులు మొసలికంటి తిరుమల రావు జననం.

1920 : తెలుగు సినిమా సంగీత దర్శకుడు బాలాంత్రపు రజనీకాంత రావు జననం.

1932 : ప్రఖ్యాత ఆంగ్ల దేశపు క్రికెట్ ఆటగాడు పంగులూరి రామన్ సుబ్బారావు జననం.

1936 : సుప్రసిద్ధ తెలుగు సినీ గీత రచయిత వేటూరి సుందరరామ్మూర్తి జననం.

1939:: రామకృష్ణ మఠం ప్రారంభించబడింది.

1953: భారత సంగీత నాటక అకాడమీ స్థాపించబడింది.

1951 : వెస్టిండీస్ కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఆండీ రాబర్ట్స్ జననం.

1970 : భారతీయ షూటర్, రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్ జననం. కల్నల్(సేనాధిపతి) రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్ (జనవరి 29, 1970న రాజస్తాన్‌లోని జైసల్మేర్‌లో జన్మించారు) ఇతను ఒక భారతీయ షూటర్, ఏథెన్స్‌లో జరిగిన 2004 వేసవి ఒలింపిక్స్‌లోని పురుషుల డబల్ ట్రాప్‌లో రజతపతకాన్ని గెలుపొందారు. 1900 పారిస్ ఒలింపిక్స్‌లో రెండు రజత పతకాలను సాధించిన నార్మన్ ప్రిట్‌చార్డ్ తరువాత, వ్యక్తిగతమైన విభాగంలో రజతపతకాన్ని పొందిన మొదటి భారతీయుడిగా ఇతను ఉన్నాడు. 2004 ఏథె న్స్ ఒలింపిక్స్‌లో రాథోర్ 135 పాయింట్లతో ఉత్తీర్ణ రౌండులో ఐదవ స్థానంలో నిలిచారు, మొదటి స్థానంలో ఈ పోటీలో స్వర్ణపతాకాన్ని సాధించిన అహ్మద్ ఆల్మక్టౌమ్ 144 పాయింట్లతో ఉన్నారు. హకన్ డల్బీ (138) మరియు వాంగ్ జెంగ్ (137) రెండవ మరి యు మూడవ స్థానాలలో నిలవగా వాల్డేమార్ స్కాన్జ్ 135తో పాయింట్లతో రాథోర్‌కు సమానమయ్యాడు. రాథోర్ ఒకొక్క రౌండులో 46, 43 మరియు 46 స్కోరును చేశారు. చివరి రౌండులో ఉత్తమమైన స్కోరుగా రెండవ స్థానంను పొందటానికి రాథోర్ 44ను చేశారు, ఈయన ముందుస్థానంలో, డబల్‌ట్రాప్ షూటింగ్‌లో అత్యంత పోటీని కలిగి ఉండే పోటీలలో పాల్గొని 25 పతకాలను గెలుపొందిన ఆల్మక్టౌమ్ 45తో నిలిచారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్ వద్ద పురుషుల డబల్ ట్రాప్ పోటీలో జరిగే చివరి ఆటకు అర్హతను సాధించటంలో రాథోర్ విఫలమయ్యారు, ఆయన ఉత్తీర్ణ రౌండులో 15వ స్థానంలో నిలిచారు. ఆయన ప్రస్తుతం భారతసేనలో సేనాధిపతిగా ఉన్నా రు. పూణే ఖడక్వాస్లాలోని నేషనల్ డిఫెన్సు అకాడెమి యొక్క పూర్వ విద్యార్థి రాథోర్.

మహాభారతం

కర్ణుని నాలుక కోసేందుకు భీముని యత్నం

పుంఖాను పుంఖంగా కర్ణుడు ప్రయోగించిన బాణాలు భీముని రథాన్ని కనిపించకుండా చేశాయి. మబ్బులా కమ్మేశాయి. ఆ తర్వాత ప్రయోగించిన ఒకా నొక కర్ణుని బాణానికి భీముని చేతిలోని గదాయుధం తుళ్ళిపోయింది. విల్లు కూడా విరిగిపోయింది. వరుసగా ప్రయోగించిన ఇరవై అయిదు బాణాలకు భీముని కవ చం తూట్లుపడి చిట్లిపోయింది. కర్ణుని ఎదుర్కొనడం కష్టసాధ్యమనుకున్నాడు భీముడు. అయినా గట్టిగా ప్రయత్నించి వజ్రాయుధంలాంటి బాణాన్ని గురి చూసి కర్ణుని గుండెల మీదికి విసిరాడతను. కర్ణుని గుండెల్లో గుచ్చుకుందది. దాంతో స్పృహ కోల్పోయాడు కర్ణుడు. నిలువునా కుప్ప కూలిపోయాడు. కౌరవసేనలో భయం చోటు చేసుకుంది. అదే అదనుగా భీముడు తన రథాన్ని ముందుకు పోనిచ్చాడు. కర్ణుని రథం దగ్గరగా వచ్చాడు. ఒరలోని కత్తిని తీసి, కర్ణుని నాలుకను ఖండించేందుకు అతని రథం మీదికి ఉరికాడు. ఏనుగులా వచ్చిపడ్డ భీముణ్ణి చూసి లేచి నిల్చున్నాడు శల్యుడు. స్పృహలో లేని కర్ణుని నోరు తెరవబోతున్న భీముని ఆంతర్యాన్ని గ్రహించిన శల్యుడు అతన్ని వారించాడు."ఏం చెయ్యబోతున్నావు" అడిగాడు."ఈ పాపాత్ముడి నాలుక ఖండిస్తాను" చెప్పాడు భీముడు. "అప్పుడు కర్ణుడు చనిపోతాడు""కావాల్సింది అదే" "కాదు, కర్ణుణ్ణి చంపాల్సింది నువ్వు కాదు, అర్జునుడు చంపాలి. చంపుతానని అతను ప్రతిజ్ఞ చేశాడు. మరిచిపోయావా? కర్ణుణ్ణి నువ్వు చంపితే అర్జునుడు బాధ పడతాడు. తమ్ముణ్ణి బాధపెట్టడం నీకిష్టమా" అడిగాడు శల్యుడు."ఇష్టం కాదుగాని, ఈ దుర్మార్గుడు అన్న ధర్మరాజుని ఎన్ని విధాల వేధించాడో నీకు తెలియదు. అదంతా గుర్తు రావడంతో అర్జునుని ప్రతిజ్ఞ మరచిపోయాను. పాంచాలీ దేవిని ఈ దురాత్ముడు నిండు సభలో అనరాని మాటలన్నాడు. ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అందుకని తొందరపడ్డాను. సమయానికి తమ్ముని ప్రతిజ్ఞ గుర్తు చేశావు. కృతజ్ఞతలు" అన్నాడు భీముడు. స్పృహ కోల్పోయి ఉన్న కర్ణుణ్ణి కసిదీరా పిడికిలితో పొడిచి తన రథంలోకి వెళ్ళిపోయాడు. అక్కణ్ణుంచి నిష్క్రమించాడు. భీముడు అటు వెళ్ళగానే ఇటు శల్యుడు కూడా రథాన్ని ముందుకు పోనిచ్చాడు.కర్ణుడు స్పృహ కోల్పోయిన సంగతి సుయోధనునికి తెలిసింది. ఆందోళన



చెందాడతను. తమ్ములతో ఇలా చెప్పాడు."భీమసేనునితో యుద్ధం చేస్తూ కర్ణుడు స్పృహ కోల్పోయాడని తెలిసింది. వెళ్ళండి! వెళ్ళి అతన్ని ఆదుకోండి"అన్న చెప్పడం ఆలస్యం శ్రుతవర్మ, వికటుడు, సముడుతో పాటు మరి ముగ్గురు కలిసి మొత్తం ఆరుగురు దుర్యోధనుని తమ్ములు భీముణ్ణి ఎదుర్కొన్నారు.వారిని చూస్తూనే ప్రళయకాలానల జ్వాలలా భగ్గుమన్నాడు భీముడు. అప్పటికే అయిదువందల యాభై మంది రథికుల్ని మట్టుబెట్టాడతను. ఆపై శ్రుతవర్మ శీర్షం ఖండించి గొంతెత్తి గర్జించాడు. తర్వాత వికట సముల్ని కూడా అంతమొందించాడు. కాస్సేపటికి క్రాథునితో పాటు నందోపనందుల్ని కూడా వధించాడు. భీముణ్ణి ఎదుర్కొన్న దుర్యోధనుని తమ్ములు ఆరుగురూ అలా అంతమయ్యేసరికి కౌరవ యోధులు భీముడంటే భయపడి పరుగులు పెట్టారు. పలాయనం చిత్తగించారు. వారిని చూసి సైన్యం కూడా వెను తిరిగి పారిపోసాగింది. అప్పుడు స్పృహలోనికి వచ్చాడు కర్ణుడు. పారిపోతున్న యోధులను, సైన్యాన్ని చూసి 'ఆగండాగండి' అంటూ వారిని నిలిపాడు. వెనుకకు మరలించాడు. శౌర్యోత్సాహాలతో ముందుకు ఉరికి భీముణ్ణి సమీపించాడు. పుంఖాను పుంఖంగా బాణాలు ప్రయోగించాడు. వాటిని ప్రతి ప్రయోగాలతో నివారించాడు భీముడు. ఏడు బాణాలు ఒక్కసారిగా ప్రయోగించి మళ్ళీ కర్ణుని బాధించాడతను. తట్టుకున్నాడు కర్ణుడు. పది బాణాలు ప్రయోగించి భీముని బెదిరించాడు. మరో బాణంతో అతని విల్లును విరిచాడు. భీముడు బెదరిపోలేదు. చేతిలోని గదను గిరగిరా తిప్పి కర్ణుని మీదకి విసిరాడు. విసిరినంత సేపు పట్టలేదు. దానిని అక్కడే బాణ ప్రయోగంతో రెండు ముక్కలు చేశాడు కర్ణుడు. తర్వాత అతని రథాశ్వాలను నేలపై కూల్చివేశాడు. ఒరిగిన పోయిన రథంలోంచి గదను అందుకుని దానిని గిరగిరా తిప్పుతూ కర్ణుని ఎదుర్కొన్నాడు భీముడు. అతనలా కర్ణుని ఎదుర్కొనడం అల్లంత దూరం నుండి గమనించిన దుర్యోధనుడు, పదిహేడు కొమ్ముటేనుగులతో భీమునిపైకి దండెత్తి వచ్చాడు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం



సిద్ధార్ధ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు, విశ్రాంత జైల్ హెడ్‌వార్డర్ బల్లా నాగభూషణంకు రాష్ట్రపతి విశిష్ట సేవా పురస్కారము అందిస్తున్న ఆ శాఖ ఐజీ జయవర్ధన్.

–అనకాపల్లి, న్యూస్‌లీడర్:

మహిళల ఆర్థిక స్వావలంబనకు కుట్టు శిక్షణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మహిళలు ఆర్థిక ఎదగాలని ఉద్దేశంతో కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని 21వ వార్డు పల్లపువీధిలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ సోమవారం మహిళా కుట్టు మిషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గ మహిళలు ఆర్థిక ఎదగాలని ఉద్దేశంతో ప్రతి మహిళ కుట్టుమిషన్ తీసుకోవాలన్నారు. ఇక్కడ బ్యాచ్ శిక్షణకు 90మంది చొప్పున 180మందికి ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. ఎస్సీ, బీసీ మహిళలకు కుట్టుమిషన్ శిక్షణకు పాటు ఎంబ్రాయిడింగ్ శిక్షణ కూడా ఇస్తున్నామన్నారు. దీని ద్వారా మహిళలకు ఉపాధి కలుగుతుందన్నారు. అనకాపల్లి పట్టణంలో 13ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాలున్నాయని, వాటిలో శిక్షణ పొందుతున్నారన్నారు. శిక్షణ పొందిన వారికి ఆయా కార్పొరేషన్ల ద్వారా పదివేల రూపాయల విలువ గల కుట్టుమిషన్లు 10శాతం సబ్సిడీపై ఇస్తామన్నారు. నాలుగువేల ఐదువందల మందికి శిక్షణ ఇచ్చామన్నారు. వారికి డ్వాక్రా సంఘాలు ద్వారా కుట్టు మిషన్లు అందిస్తామన్నారు. బహుళ జాత కంపెనీల్లో శిక్షణ పొందిన వారికి ఉపాధి కల్పిస్తామన్నారు. రాజమహేంద్రవరంలో జరిగిన బీసీ గర్జన సభలో గవర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ వందకోట్లతో ఏర్పాటు చేయడం జరుగుతుందని చంద్రబాబునాయుడు తెలిపారన్నారు. ఓసీ కులస్తులకు కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన వారికి వెయ్యి రూపాయలు స్టయిఫండ్ ఇస్తారన్నారు. ట్రైనింగ్‌లో కుట్టిన దుస్తున్న ఎగ్జిబిషన్ పెట్టే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మళ్ల సురేంద్ర, కొణతాల రత్నకుమారి, కుట్టు శిక్షణా కేంద్రం కన్వీనర్ మహేంద్ర, 21 వార్డు నాయకులు నాయుడు, బుద్ద శ్రీను, గంగాధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

రూ. 50 లక్షలతో యాదాద్రి కాలువ ఆధునీకరణ

పట్టణ ప్రజలకు తీరనున్న సమస్య

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఎన్నో సంవత్సరాలుగా యాదాద్రి కాలువ సమస్యతో ఎలమంచిలి పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఈ సమస్యను తీర్చేందుకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి చొరవతో 50లక్షలు నిధులతో ఆధునీకరణకు టెండర్లు పిలవనున్నారు. యాదాద్రి కాలువ ఎలమంచిలి పట్టణం మధ నుంచి ప్రవహించడంతో తుఫాన్లు వచ్చినప్పుడల్లా కురిసే భారీ వర్షాలకు పెదపల్లి, ఎర్రవరం గ్రామాలు ఆనుకొని ఉన్న కొండ గెడ్డలు నీరంతా యాదాద్రి కాలువ నుంచే ప్రవహించడంతో ఈ కాలువ దశాబ్దాల కాలం నుంచి ఆక్రమణలకు గురై పూడిక తీయక కొండగెడ్డలు నుంచి వచ్చిన వరద నీరంతా పూడికపోయిన యాదాద్రి కాలువ ప్రవహించకపోవడంతో ఈ కాలువను ఆనుకొని ఉన్న అల్లూరి సీతారామరాజు రాజు కాలనీ, మిలటరీ కాలనీ, నాగేంద్ర కాలనీలు నీరుతో ముంపునకు గురవుతూ ఉండేవి. ఇప్పటికైనా ఆక్రమణలు తొలగించి పూర్తి స్థాయిలో పూడికతీసి పనులు చేపడితే పట్టణ ప్రజలు సమస్య తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



పూడిక పోయిన యాదాద్రి కాలువ

కాలువ ఆధునీకరణకు టెండర్లు పిలిచాం



కాలువ ఆధునీకరణకు 50లక్షలకు టెండర్ల పిలుస్తున్నాం. ఈ ప్రక్రియ పూర్తవుతుందని మే నెలలోపే కాలువను వెడల్పు చేసి పూడిక తీసి పక్కాగా నిర్మాణం చేయడం జరుగుతుందని, ఇప్పటికే కాలువ రైల్వే ట్రాక్ దాటి రావడం వల్ల రైల్వే ట్రాక్ కింద బ్రిడ్జి నిర్మాణం కూడా రైల్వేవారు చేయవలసి ఉందని, ఛైర్‌పర్సన్ ఇదివరకే రైల్వేశాఖ వారితో మాట్లాడటం జరిగిందన్నారు. త్వరలోనే పనులు చేపట్టి ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.

బాకూరి ప్రసాదరాజు, మున్సిపల్ కమిషనర్, ఎలమంచిలి.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి

చోడవరం, న్యూస్‌లీడర్: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అనకాపల్లి నుంచి వస్తున్న పల్లె వెలుగు బస్సు ఢీకొనడంతో ఒక మృతి చెందాడు. సోమవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ అవుట్ గేట్ ఎదురుగా రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు డివైడర్ ఢీకొని రోడ్డుపై పడిపోగా అదే సమయంలో అనకాపల్లి వైపు నుంచి వస్తున్న బస్సు ఢీకొని ముఖంపై నుంచి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే మృతుడిది కశింకోట గ్రామానికి డోకల శ్రీనివాసరావు చోడవరం పూర్ణా థియేటర్ సమీపంలో కారం మిల్లు ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. అయితే పూర్తి వివరాలు అందవలసి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంటనే పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.



డోకల శ్రీనివాసరావు మృతదేహం

ఆర్‌టీసీ కార్మికుల దీక్షకు వైసీపీ మద్దతు



అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి ఏపీఎస్‌ఆర్‌టీసీ ఎంప్లాయీస్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న ఒక్కరోజు దీక్షకు మద్దతు అనకాపల్లి వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇవ్వటం జరిగింది. యువజన అధ్యక్షుడు జాజుల రమేష్ అధికార ప్రతినిధి అళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్‌టీసీ కార్మికుల న్యాయమైన పోరాటానికి మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి మద్దతు ఎప్పుడు ఉంటుందని, పాదయాత్రలో యూనియన్ నాయకులూ కలిసినప్పుడు వారి డిమేండ్లును, వినతి పత్రం ద్వారా తీసుకొని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ న్యాయమైన డిమాండ్లును పరిష్కరిస్తాము అని, ఆర్‌టీసిని ఎట్టి పరిస్థితులలోను ప్రయివేట్ పరం చెయ్యమని చెప్పటం జరిగింది. ఆర్‌టీసీకి నిధులను కేటాయిస్తామని మీరు ఏ పోరాటం చేసిన వైయస్‌ఆర్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ మద్దతు ఉంటాదని చెప్పటమే కాకుండా వారికి మద్దతుగా నిలవండి అని పిలుపునివ్వటంతో కార్మికులకు సంగీభావం తెలియచేయటం జరిగిందని చెప్పటం జరిగింది. ఈకార్యక్రమంలో వైసీపీ నుండీ గైపూరి రాజు, కోన ఉమా, ఆకుల సంతోష్, చంద్రపాటి కౌన్‌డిన్య, పీ సీతారాం. తదితరుల పాల్గొన్నారు. ఎంప్లాయీస్ యూనియన్ సెక్రెటరీ బిక్కు బాబు, సిఐటియు పిఎన్ వి.పరమేశ్వరరావు, ఈయూ.ప్రెసిడెంట్ బీవీఎస్ నారాయణ ఆధ్వర్యంలో దీక్ష కొనసాగుతుంది.

ఆర్టీసి కార్మికుల దీక్షకు జనసేన మద్దతు

ఆర్.టీ.సి కార్మికులకు వేతనాల సవరణ జరగాల్సి ఉన్నప్పటికి గడువు దాటి 22నెలలు గడుస్తున్నా ఆర్.టీ.సికి వస్తున్న నష్టాలకు కార్మికులు కారణం కాదని ప్రభుత్వం వ్యవహిరిస్తున్న తీరన్నారు. ఉద్యోగుల రిటైర్డ్ అవుతున్నా ఖాళీ ఉద్యోగులను భర్తి చేయికపోవడంపై, యాజమాన్యం ప్రభుత్వం సమస్యలపై పరిష్కారం చూపకపోతే ప్రతి ఒక్క కార్మికుడు నిరవధిక సమ్మేలో పాల్గొవాలని కోరారు. ఈ దీక్షలకు అనకాపల్లి జనసేన నాయుకులు మద్దతుగా తెలిపారు.

జనసేనలో పలువురి చేరిక



అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి మండలం మారేడుపూడి పంచాయతీ పరిధిలోని గండివానిపాలెం గ్రామానికి చెందిన పలువురు యువకులు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికీ సీతారాం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, మళ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటిన్‌కు స్థలం అప్పగింత

సబ్బవరం, న్యూస్‌లీడర్: సబ్బవరం ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటిన్‌కు సంబంధించి సర్వే నంబరు 258లో సుమారు ఐదు సెంట్ల స్థలాన్ని సంబంధిత పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ పి.మాధురికి అప్పగించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రఘు తెలిపారు. ఈ మేరకు సోమవరం సబ్బవరం వచ్చిన ఆమె స్థల పరిశీలన చేసిన అనంతరం అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటిన్లకు స్థలాన్ని అధికారికంగా పర్యవేక్షణ నిమిత్తం ఇక్కడకు రావడం జరిగిందన్నారు. సుమారు 90రోజులలో ఈ నిర్మాణాలు పూర్తి కావలసి ఉంటుందన్నారు. సబ్బవరం, తుమ్మపాల ప్రాంతాలలో గల స్థలాన్ని పరిశీలన చేసి వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ నిర్మాణాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు ఉదయం టిఫిన్ పాటు మధ్యాహ్నం కేవలం ఐదు రూపాయలకే అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఉత్తమ సేవలకు ఎక్కడైనా గుర్తింపు

మాడుగుల, న్యూస్‌లీడర్: ఉత్తమ సేవలు అందించే అధికారులు ఎక్కడ పనిచేసినా తగిన గుర్తింపు లభిస్తుందని, ప్రజాధరణ కలిగిన అధికారులు కొంతమందే ఉంటారని పలువురు పేర్కొన్నారు. సోమవారం ఉదయం మాడుగుల తహశీల్దార్ కార్యాలయంలో ఉత్తమ తహశీల్దార్ అవార్డును పొందిన తహశీల్దార్ లోకవరపు రామారావును మాడుగుల మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు చింతా వెంకట నారాయణ మూర్తి, కార్యదర్శి పెంటకోట జగన్నాథరావు ఆధ్వర్యంలో 47 రేషన్ డిపోలకు చెందిన రేషన్ డీలర్లు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మండల వీఆర్వోల సంఘం అధ్యక్షులు జి.సత్యనారాయణ, కార్యదర్శి ఎస్.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో మాడుగుల మండల వీఆర్వోలు తహశీల్దార్ రామారావును ఘనంగా పూలమాలవేసి ఘనంగా సత్కరించారు.



తహశీల్దారు రామారావును సత్కరిస్తున్న దృశ్యం

యాగఫలం అందరికీ ఆనందం, ఆరోగ్యం


అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని గవరపాలెం శ్రీగౌరీ సేవా సంఘం వజ్రోత్సవాలు సందర్భంగా శ్రీగౌరీ పంచాయతీన దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీసౌర పంచాయతన మహాయాగం సోమవారం శ్రీకాకుళం అర్చక ప్రవర, అర్చక ఎగ్జామినర్, టీటీడీ పాంచరాత్రగమ పండితులు చామర్తి జగ్గప్పలాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొణతాల రఘుబాబు, బొడ్డేడ సురేంద్ర విచ్చేసి పూజలు చేశారు. సాయంత్రం అంపోలు రుద్ర కోటేశ్వరరావు ప్రవచనాలు చేశారు. యాగఫలం అందరికీ ఆనందం, ఆరోగ్యంగా ఉండటానికి ఉపకరిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అంపోలు రుద్ర కోటేశ్వరరావును యాగం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ అర్చక ఎగ్జామినర్ బంకుపల్లి సత్యనారాయణ సారధ్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఉపాధ్యక్షులు ఆళ్ల వెంకట సత్యప్రసాద్, దొడ్డి నూక అప్పారావు, మళ్ల సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.



పూజలలో పాల్గొన్న రఘునాథ్, సురేంద్ర తదితరులు

అన్న క్యాంటిన్‌కు స్థల పరిశీలన

కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోటలో అన్న క్యాంటిన్‌ను నిర్మాణానికి తహశీల్దార్ జ్ఞానవేణి, స్పెషలాఫీసర్ బీవీ సత్యనారాయణ సోమవారం స్థల పరిశీలన చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వెనుక ఉన్న ఖాళీ స్థలం, పోలీసుస్టేషన్ వెనుక ఉన్న ఖాళీ స్థలం పరిశీలించారు. త్వరలో క్యాంటిన్ నిర్మాణం చేపతామన్నారు. ఈ క్యాంటిన్ నిర్మాణం పూర్తయితే ప్రతీ పేదవాడికి ఐదు రూపాయలకే భోజనం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మదల త్రినాధరావు, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, మాజీ వైస్ సర్పంచ్ గల్లా కొండలరావు, కమినిశెట్టి నర్సింగరావు (సింగ్), రెవెన్యూ అధికారులు, అన్న క్యాంటిన్ నిర్వాహకులు పాల్గొన్నారు.



స్థల పరిశీలన చేస్తున్న తహశీల్దార్ జ్ఞానవేణి

గవర కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై సర్వత్రా హర్షం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: రాజమహేంద్రవరంలో జయహో బీసీ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీ వర్గాలకు, కార్పొరేషన్లు, ఫెడరేషన్లు, బీసీలకు సబ్‌ప్లాన్ వరాలు కురిపించినందుకు రాష్ట్రమంతటా హర్షం వ్యక్తం చేస్తున్నారని విశాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర తెలిపారు. వెనుకబడిన తరగతి కుటుంబాలకు ఇకపై ఎప్పటికీ వెనుకబాటు తనం ఉండదని, ప్రతీ ఒక్కరి వెనుక నేనున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన భరోసా చాలా ఆనందాన్ని ప్రజలకు కలిగిస్తుందని, ముఖ్యంగా గవర సామాజిక వర్గానికి గవర కార్పొరేషన్ చేయడంతో యువకులందరికీ, పేద గవర్లందరికి ఎన్నో సదుపాయాలు కల్పించ్చునని తెలిపారు. గవర కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు, ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న, జిల్లా గౌరీ సంఘ నాయకులు, అన కాపల్లి గౌరీ సంఘం నాయకులు నాలుగు రోజుల క్రిందట అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి గవర కులస్థులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విన్నవించుకోవడంతో గవర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడికి, మంత్రి నారా లోకేష్‌ను కలిసి సురేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.



మంత్రి లోకేష్‌ను కలిసి సురేంద్ర

గ్రామాల అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే పంచకర్ల



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: అచ్యుతాపురం మండల కేంద్రంలో సోమవారం జిల్లా తెదేపా అధ్యక్షులు ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు పలు గ్రామాల్లో పర్యటించారు. ఆవరాజాం ఆవ సోమవారం ఎం జగన్నాధపురం 15 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు. చోడపల్లి తెలుగు దేశం పార్టీ నాయకులు కర్రి వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కొత్త మోసయ్యపేట చోడపల్లి గ్రామాల్లో 10 లక్షలతో రెండు కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎంపి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల పాలనలో పేదలకు ఏ రాష్ట్రం లేని విధముగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ఒంటరి మహిళ దివ్యాంగులు కిడ్నీ వ్యాధిగ్రస్తులు అర్హులందరికీ జనవరి భరోసాగా రెట్టింపు పింఛన్లు పసుపు కుంకుమ డ్వాక్రా మహిళలకు మూడు విడతలుగా పది వేలు నగదు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాధ్యమని భరోసా పలికారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపీపీ రాజాన రమేష్ కుమార్, జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు జనపరెడ్డి నరసింగరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కూనిశెట్టి రమణ, ధర్మరెడ్డి, సన్యాసినాయుడు, లాలం నాగేశ్వరరావు, వెంకి నాయుడు, రైల్వే బోర్డు మెంబర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఓట్లకోసమే మహిళలను చంద్రబాబు మభ్యపెడుతున్నారు

వైసీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరలా ప్రజలను, మహిళలను మభ్యపెట్టి ఓట్లు రాబట్టుకొనేందుకు నారా చంద్రబాబునాయుడు చూస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని గొలగాం పంచాయతీ కొత్తతలారివానిపాలెం గ్రామంలో రావాలి జగన్-కావాలి జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చని చంద్రబాబు తిరిగి అధికారంలోకి వస్తే ఏం చేస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు బూటకపు మాటలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైసీపీ నాయకుడు నారపిన్ని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ మండలపార్టీ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, పల్లెల శివ, భీశెట్టి జగన్, వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 4న ఛలో పీఎంయూను జయప్రదం చేయండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: 2007 నుంచి పెండింగ్‌లో ఉన్న అధికారుల పెన్షన్, 2017 జనవరి నుంచి పెండింగులో ఉన్న మూడవ పీఆర్‌సీ ఫ్రీరివిజన్ అధికారులకు వెంటనే అమలు చేయాలని విశాఖ ఉక్కు అధికారుల సంఘం (సీ), స్టీల్ ఎగ్జిక్యూటివ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌ఈఎఫ్‌ఐ) పిలుపుమేరకు విశాఖ ఉక్కులో అన్ని డిపార్ట్‌మెంట్స్ వద్ద సోమవారం ఉదయం అధికారులు నిరసన తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీన ఢిల్లీలో జరగబోయే ఛలో పీఎంయూ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అధికారులు సంఘం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో వి.అజయ్‌కుమార్, సదానందరావు, మల్లేశ్వరరావు, కేవీరావు, వైఎస్ శేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

మోడీ డైరెక్షన్.. దగ్గుబాటి యాక్షన్

❖ "జయహో బీసీ" చరిత్రాత్మక సభ విజయవంతం

❖ విశాఖ జిల్లా రూరల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ధా నాగజగదీష్



అనకాపల్లి, న్యూస్‌లీడర్: అధికారం కోసమే దగ్గుబాటి కుటుంబం వైకాపాలో చేరుతోందని,దిని వెనుక ప్రధాని మోడీ హస్తముందని బీజేపీ స్కెచ్ ప్రకారమే జగన్ నాటకాలు ఆడుతున్నాడని విశాఖ జిల్లా రూరల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ధా నాగజగదీష్ విమర్శించారు. సోమ వారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దగ్గుబాటి మారని పార్టీలు లేవన్న ఆయన.. ఆర్‌ఎస్‌ఎస్‌తోపాటు అన్నిపార్టీల చుట్టూ ప్రదక్షిణలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో పురందేశ్వరి కేంద్రమంత్రి అయితే దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా ఉన్నారని, ఆ తర్వాత కాంగ్రెస్‌ను వదిలేసి భాజపాలో చేరారని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ వైకాపాలో చేరుతున్నారన్నారు. వీళ్ల ఫిరాయింపులన్నీ అధికారం కోసమేనని చంద్రబాబు మండిపడ్డారు. లక్ష్మీపార్వతి కూడా అందుకే జగన్ పార్టీతో కుమ్మక్కయ్యారని నాగజగదీష్ దుయ్యబట్టారు. అవకాశవాదంతోనే ఆనాడు తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌ను వాడుకున్నారని.. దాంతోనే ఆయనకు అప్రతిష్ఠ తీసుకొచ్చారని తీవ్రస్థాయిలో విమర్శించారు. అలాంటి వాళ్లందరూ ఇప్పుడు ఒక చోటికే చేరారన్నారు. వాళ్ల డొల్లతనాన్ని ప్రజల్లో ఎండగట్టాలని నేతలకు, కార్యకర్తలకు నాగజగదీష్ పిలుపునిచ్చారు.

"జయహో బీసీ" సూపర్ సక్సెస్

రాజమహేంద్రవరంలో ఆదివారం జరిగిన "జయహో బీసీ" చరిత్రాత్మక సభ అని నాగజగదీష్ అన్నారు. ఆ సభను విజయవంతం చేసిన పార్టీ విశాఖ జిలాల కార్యకర్తకర్పాటు చేస్తామనడం బీసీల పట్ల టీడీపీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని నాగజగదీష్ అన్నారు. జయహో బీసీ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. సభలో బీసీలకు ఇచ్చిన హామీలను విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. బీసీ హామీలన్నింటినీ ఫ్లెక్సీలతో ప్రచారం చేయాలని సూచించారు. ఈ వారం రోజులు దీనిపై ఉద్ధృతంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాజమండ్రి సభ "మూడ్ ఆఫ్ ది స్టేట్"కు నిదర్శనమని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఏకపక్షం కానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీసీల ఐక్యతను దెబ్బతీయాలనే కుట్ర జరుగుతోందని.. బీసీ కులాల ఐక్యతను కాపాడుకోవాలని నాగజగదీష్ సూచించారు. బీసీలపై వైకాపా, తెరాస కుట్రలను తిప్పికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. తెరాస ప్రభుత్వం 29 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించిందని ఆయన గుర్తు చేశారు. తెరాసతో వైకాపా అధ్యక్షుడు జగన్ కలయిక బీసీ వ్యతిరేకమని.. ప్రజలను మభ్యపెట్టాలనేదే జగన్ అజెండా అని విమర్శించారు. జయహో బీసి సభ ప్రజలకు తెలుగుదేశంపై ఉన్న నమ్మకాన్ని బయటపెట్టిందని.. ఈ నమ్మకాన్ని ఇలానే కొనసాగించాలని నాగజగదీష్ సూచించారు.

యలమంచిలిలో జనబాట

యలమంచిలి, న్యూస్‌లీడర్: యలమంచిలి మున్సిపాలిటీ 22, వార్డు పెదగొల్లలపాలెంలో జనబాట కార్యక్రమం జరిగింది. యలమంచిలి నియోజకవర్గ జనసేనలపార్టీ నాయకులు సుందరపు విజయ్ కుమార్ ఇంటింటికి వెళ్ళి జనసేన పార్టీ మేనిపెస్టో వివరించారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లడతూ ఈ నియోజకవర్గం ప్రజలకు గత 8 సంవత్సరాలగా అందుబాటులో ఉంటూ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని నిరంతరం మీ సేవ చేసుకోవటకు అవకాశం కల్పించాలని జనసేనపార్టీ అదికారంలోకి వస్తే బడుగుబలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అనంతరం జనసేనపార్టీలోకి టిడిపి, వైసిపి పార్టీల నుండి సుమారు 100 మందిని పార్టీలోకి కండువాలు వేసి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోద్దపు శ్రీనువాసరావు, అనుసూరి కృష్ణ, లవుడు లోవరాజు, సుబ్రహ్మణ్యం, సత్తిబాబు, మాణిక్యం, గోవింద్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొండకర్ల ఆవలో సందడిగా బోటు షికార్



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: ప్రకృతి సహజంగా తయారైన మంచినీటి సరస్సు కొండకర్ల ఆవలో పర్యాటకులు తాకిడి పెరిగింది. కార్తీక మాసం అయిపోయినప్పటికి పర్యాటకులు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు భారీగా తరలివచ్చారు. రోజంతా ఆటపాటలతో, వనభోజనాలతో, బోటుషికారులతో గడిపారు. ఆవ వద్ద గలా పార్కులో పిల్లలు ఆనందంగా గడిపారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్ 6
విశాఖపట్నం మంగళవారం 29-1-2019

ఇంటింటికీ జనసేన




విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్థానిక 38వవార్డు పట్ట భిరెడ్డి తోట ఏరియాలో జనసేన విశాఖఉత్తర నియోజక వర్గ నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ ఆధ్వర్యంలో జనసేన మానిఫెస్టోను ఎన్నికల గుర్తును ఇంటింటికి తిరుగుతు ప్రచారం చేస్తూ కరపత్రాలు అందచేసారు. ఈ సందర్భంగా ఉషాకిరణ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పేరుకుపోయిన అవినీతిని అంతమొందించాలంటే జనసేనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్ర మంలో స్థానిక జనసేన కార్యకర్తలు మదన్ మోహన్, మహేష్, హరీష్‌ప్రసాద్, సంధ్యారాణి కుమారి జి లక్ష్మి, బిందు, ప్రమీల, వెంకటరావు, మురళి పెద్ద సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

రసజ్ఞులు మంచి సినిమాలను ప్రోత్సహించాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కళ్ళు సినిమాను నియోరియలిస్టిక్ సినిమాగా పేర్కొనవచ్చని చిత్ర దర్శకులు ఎంవిరఘు అన్నారు. ఈ కళ్ళు సినిమా విడుదలై ముప్పై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక విశాఖ పౌర గ్రంథాలయంలో చిత్రప్రదర్శనను వైజాగ్ ఫిలిం సొసైటీ, ఆర్టిస్ట్ అడ్డా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా విఎఫ్ఎస్ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ కళ్ళు సినిమా నేటి యువతరానికి ఒక గ్రంథంలాంటిదని చెప్పారు. కళ్ళు లేకపోవడం అధత్వం కాదని, నీతి నిజాయితీ, విజ్ఞత సంస్కారం, లేకపోవడమే అంధత్వ మన్నారు. అనంతరం చిత్రదర్శకుడు ఎంవి రఘుని సత్కరించారు. ఈ నేపధ్యం లో ఆనాటి నిర్మాణంలో భోటుచేసుకున్న మధురాను భూతులను నెమరు వేసుకున్నారు. ఈ చిత్ర నిర్మాణానికి విశాఖ నగరం అన్ని విధాల అనువైందన్నారు. వైజాగ్ ఫిలిం ఇనిస్టిట్యూట్ ప్రారంభానికి రాజకీయ నాయకులు ప్రయత్నాలు కొనసాగించాలన్నారు. కళ్ళు సినిమాకు దర్శకత్వం వహించడానికి ముందు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసానని ఈ సినిమాతో తాను పూర్తి స్థాయిలో సంతృప్తి చెందానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మిత్రో, డా. ఉపధీరాల, సిని నిర్మాత పీలా నీల తిలక్, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ అధ్యక్షులు ఎ కాశీ విశ్వేశ్వరరావు, పి సత్యకుమార్, ఆర్ మణిభూషన్, సరస్వతి, పివి రమణ, ఎస్ వినోద్, జి రఘురామారావు, విఎఫ్ఎస్ కోశాధికారి ఎం. సూర్యనారాయణ, బాదంగీర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల హర్షం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాజమండ్రిలో జరిగిన జయ హో బిసి సభలో గవర కుల స్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయటంపై తెలుగు దేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో 28 వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గౌర ఇతర బీసీ కులస్తులు మహిళలు చక్రవర్తి వారి సమీమణికి భోకేతో సత్కరించారు. అనంతరం అందరమును, కేకును కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించు కొని, జయహో చంద్రన్న అని, మళ్లీ మళ్లీ మీరే రావాలని నినాదాలు చేస్తూ మహిళలు పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో ఎంవివిఎస్ మూర్తి మహిళా సంఘం అధ్యక్షురాలు తిరుమల దేవి, గైరమ్మ, జ్యోతి సంతాన లక్ష్మి,శంకర్, గాంధీ, మాధవి, ఆదారి శివ లక్ష్మి, కల్యాన పెఖ్యమంది ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

పక్కా అవకాశవాద రాజకీయాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అమ్మ బీజేపీ, నాన్న కాంగ్రెస్, కొడుకు వైఎస్సార్ పార్టీ ఇంతకుమించిన అవకాశవాద రాజకీయాలు ఎక్కడుంటాయని దగ్గుపాటి కుటుంబాన్ని ఉద్దేశించి టీడీపీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు అభిప్రాయపడ్డారు. నాడైనా నేడైనా ఏనాడైనా అన్న నందమూరి తారకరామునికి ఆశయాలను కొనసాగించే ఏకైక నేత చంద్రబాబే అని ప్రజలే పలుమార్లు నిరూ పించారని తెలిపారు. కేవలం చంద్రబాబు నాయుడుపై వ్యక్తిగత విమర్శలు మినహ వ్యక్తిగత స్వార్థ ప్రయో జనాలే తప్ప పురందరేశ్వరీ, దగ్గుపాటి వెంకటేశ్వరరావు ఇప్పటి వరకూ సాధించిందేమిటి అని ప్రశ్నించారు. వాస్తవాలు మాట్లాడితే తెలుగు దేశం పార్టీకి దగ్గుబాటి కుటుంబానికి అసలు సంబంధమే లేదని కలిశెట్టి తేల్చి చెప్పారు. ఏనాడూ అన్నగారి వారసురాలిగా పురందరే శ్వరి వ్యవహరించలేదని విమర్శించారు. దగ్గుపాటి కుటుంబం, లక్ష్మీ పార్వతి ఇద్దరూ దొందూ దొందే అని అన్నారు. అవకాశ వాద రాజకీయాలకు పర్యాపయ పదంగా అధికారం కోసం వెంపర్లాడే వారిగా అభివ ర్ణించారు. అన్నగారి ఆత్మాభిమానాన్ని జగన్ కాళ్ల ముందు ఉంచలేదా అని లక్ష్మీపార్వతిని ఉద్దేశించి వ్యాఖ్యా నించారు. ఆనాటి నుండి ఈనాటి వరకూ మా నాయుడు అన్నని, ఆంధ్ర ప్రజల్ని అవమా నించే టీఆర్ఎస్‌తో జతకట్టిన జగన్‌కు జై కొట్టడం దగ్గుపాటికి సిగ్గు చేటని చెప్పారు.

సాంకేతిక రంగంలో అమర్ రాజా ముందంజ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో అమర్‌రాజా ముందంజలో వుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జయదేవ్‌గల్లా అన్నారు. స్వెన్నులో జరిగిన ప్రపంచ అమరాన్ ఎన్ మీట్ 2019కు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఆటోమోటివ్ బ్యాటరీలను 32 దేశాలకు ఎగు మతి చేయడం ద్వారా ఇండియాలోనేఅతిపెద్ద ఆటో మోటివ్ బ్యాటరీ ఎగుమతి దారులుగా మారుతున్నా మన్నారు. ఇండియాలో నెంబర్‌వన్‌స్థానంలో నిలిచామని చెప్పారు. 36, 48, 66నెలల వారెంటీ బ్యాట రీలుగా మార్పు చేస్తున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో వినియోగదారుల అవసరాలకు అనుగు ణంగా లిధియం అయన్‌బ్యాటరీలు తయారుచేస్తున్నా మని ప్రకటించారు. వీలయినంత తక్కువరేటు లో బ్యాటరీలు వినియోగ దారులకు అందించ డానికి సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించా రు. కంపెనీ రజతోత్సవాల సమయానికి ఇన్వర్టర్ బ్యా టరీ రంగంలో నెంబర్ వన్‌స్థానంలో నిలవడానికి ప్రణా ళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో అమ్మకాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డిస్ట్రిబ్యూటర్లకు అవార్డులు అందించి అభినందించారు. కంపెనీ జాతీయ, అంతర్జాతీయ, రీజనల్, బ్రాంచీల ప్రతినిధులందరూ సమావేశంలో పాల్గొన్నారు.



బూరగాం రక్షిత మంచినీటి సరఫరా పైపులు పాడైనవి. అంగన్వాడి1 కేంద్రం వద్ద ప్రొక్లైన్‌తో చెట్లు చెత్త తొలిగించారు. ఆ సమ యంలో పైపు లైనులు తగ లటంతో పైపులు పాడ య్యాయి. రెండు రోజులు గా నీరు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే అధికారులు చొరవ తీసుకొని మరమ్మతు చేయాలని గ్రామస్తులు జనసేనా చినబాబురెడ్డి, హరికృష్ణ, శంబాన కర్రయ్య కోరుతున్నారు.

న్యూస్‌లీడర్, బూరగాం

వ్యక్తి ఆత్మహత్య



మల్కాపురం, న్యూస్‌లీడర్: మానసిక బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకొన్న ఘటన మల్కాపురం పోలీసు స్టేషన్ పరిధిలో 49 వార్డు జైఆంధ్ర కాలనీ చెందిన పిన్నింటి విజయ (52) సంవత్సరాలు మల్కాపురం సెయింట్ ఆన్స్ కాలేజీ అటెండర్‌గా పని చేసేవాడు. విజయకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయనకు కొంత కాలంగా ఆరోగ్యం బాగోకపోవడంతో నగరంలో ఉన్న కెజిహెచ్‌లో పరీక్ష చేసుకొని డాక్టర్‌ని సంప్రదించగా విజయకు రెండు కిడ్నీలు పాడయ్యాయని చెప్పడంతో ఆదివారం మానసిక బాధతో ఇంటిలో ఫ్యాన్‌కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య విజయలక్ష్మి కేకలు వేయడంతో చుట్టు పక్కల వాళ్ళు వచ్చి సరికి విజయ చనిపోయారని చెప్పడంతో భార్య విజయలక్ష్మి మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటన స్థలం చేరుకొని సీఐ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఎస్ఐ రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసుతున్నారు.

పంచగ్రామాల సమస్యపై ప్రభుత్వ వైఫల్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సింహాచల దేవస్థానం పరిధిలోని పంచగ్రామాలైన అడవి వరం, వేపగుంట, వెంకటాపురం, చీమలపల్లి, పురుషోత్తపురం పంచాయితీ పరిధిలోని 2008లో చేసిన సర్వే ప్రకారం 419 ఎకరాల్లో 12వేల 143 నిర్మాణాలు న్నాయని పౌర హక్కులసంఘం జిల్లా అధ్యక్షుడు టి శ్రీరామ్మూర్తి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిని క్రమబద్ధీకరించడం తప్ప మరో మార్గంలేదన్నారు. నివాసుదారులందరు హక్కుదారు లేనని, ప్రభుత్వ శాఖల అనుమతులు ఉన్నాయని వాటికి సక్రమంగా పన్నులు చెల్లిస్తున్నారని తెలిపారు. దేవస్థానం ప్రభుత్వంలో ఒక శాఖమాత్రమేనని, పాలకులకు చిత్తశుద్ధిలేకపోవడం వలన సమస్య జటిలమయ్యిందని విమర్శించారు. హక్కుదారులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

10 వేల మందితో విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: శ్రీకాకుళం నారాయణ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16వ తేదీన 10 వేల మంది భక్తులతో శ్రీ మద్విరాట్ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం నిర్వహించుటకు సంకల్పించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి టి.వాసుదేవ రావు తెలిపారు. కార్యక్రమ నిర్వహణకుగాను ఆది వారం నారాయణ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సమావేశం జరిగింది. ఫిబ్రవరి 16వ తేదీ మాఘ శుద్ధ ఏకాదశి శనివారం శ్రీ భీష్మ ఏకాదశి పర్వదినం అని అన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆరాధన పూర్వక శ్రీ మద్విరాట్ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం లోక కళ్యాణార్థం, సకల దోషహరమైన, సమస్త సుఖ సంతోషాలను ఒన గూర్చి శ్రీ వారి అనుగ్రహం పొందుటకు సోపానమైనదని అన్నారు. 10 వేల మంది భక్తులతో శ్రీకాకుళం ఏడు రోడ్ల జంక్షన్ వద్ద ఎన్.టి.ఆర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల మైదానంలో 16వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతోపాటు శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. శ్రీ రవి శంకర్ గురూజీ సంస్థ ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారు విష్ణు సహస్ర నామస్తోత్ర పుస్తకాలను అందించుటకు ముందుకు వచ్చారని చెప్పారు. ఆలయ ప్రధాన అర్చకులు జి.శ్రీనివాస స్వామి మాట్లాడుతూ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణంతోపాటు వేంకటేశ్వర స్వామి వారి పూజా కార్యక్రమం, స్వామి వారి దర్శనం తదితర అంశాలను ఏర్పాటు చేసామని అన్నారు. ఆగమ పండితులు, విష్ణు సహస్రనామ విశిష్టత తెలియజేయ నిష్ణాతులైన పండితులు పాల్గొంటున్నారని చెప్పారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఇతర శాఖల సహాయ సహకారాలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్, గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ డా.పులఖండం శ్రీనివాసరావు, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎల్.రమేష్, శ్రీ వేంకట రామానుజ సేవా దళం సభ్యులు పి.ధర్మారావు, కళ్యాణం రామ్మోహన రావు, పి.వెంకటేశ్వర రావు, గుమ్మా నాగరాజు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి కె.ఎస్.ఎన్.మూర్తి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

తరుగుతున్న కొండలు

మెంటాడ, న్యూస్‌లీడర్: మండలంలోని పలు గ్రామాల పరిధిలో ఉన్న కంకర కొండలు రోజు రోజుకూ తరిగిపోతున్నాయి. చింతవలస, జయతి, కొండలింగాలవలస, ఇప్పలవలస,కుంటుభుక్తవలస, పెదమేడపల్లి-పెదచామలాపల్లి గ్రామాల మధ్య ఈ కొండలున్నాయి. సాధారణంగా కంకర కొండలనుంచి కంకరను తొలగించాలంటే భూగర్భ గనులశాఖ అధికారులనుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు కంకర అవసరమైతే ప్రభుత్వఅనుమతులు పొందిన క్వారీలనుంచి తెప్పుకోవలసి ఉంటుంది. అయితే చాలామంది అక్రమార్కులు ఎటువంటి అనుమతుల్లేకుండా కంకర తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. రెవిన్యూ, భూగర్భ అధికారులు స్పందించి ఈ అక్రమాలను నిరోధించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

యధేచ్ఛగా జంఝావతి కాల్వ ఆక్రమణ

లంచాల మత్తులో రెవెన్యూశాఖ



పార్వతీపురం, న్యూస్‌లీడర్: పార్వతీపురం చిన్నబొండపల్లి ఉన్న అడ్డాపుశీల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జంఝావతి గెడ్డ కాలువను పార్వతీపురంలో ఉన్న జయశంకర్ మోడరన్ రైస్ మిల్ ఓనర్ యథేచ్ఛగా కాలువను కప్పి ధాన్యం బస్తాలు పెట్టుకో వడానికి, అలాగే బిల్డింగులు కట్టించుకున్నా పట్టించుకున్న నాథుడే కరువైపోయారు. ఈ విషయంలో కొంతమంది రెవిన్యూ జంఝావతి రిజర్వాయర్ అధికారులకు ముడుపులు చేరాయని కొంతమంది గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

పుస్తకావిష్కరణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: తెలుగువా రా ఇంగ్లీషు నేర్చుకునేవారికి, బోధించే వారికి ఉపయుక్తమైన కమ్యూనికేషన్ ఇంగ్లీష్ అనే పుస్తకాన్ని ఆక్స్‌మెర్కెట్ వ్యవస్థాపకులు, సక్సెస్ మేనేజ్‌మెంట్ ట్రైనర్ రేపాక మురళీ మోహన్ చే రచించబడిన పుస్తకాన్ని ఏయూ వీసీ కార్యాలయంలో ఏయూ వైస్ ఛాన్సలర్ జి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థసభ్యులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి కింద రూ.45లక్షల మంజూరు

లక్కవరపుకోట, న్యూస్‌లీడర్: నియోజకవర్గ పరిధిలోని వివిధ రకాలుగా బాధ పడుతున్న కుటుంబాలు ముఖ్యమంత్రి సహాయనిధికి ఆదుకోవాలని విన్నవించిన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. 110 మందికి రూ.45 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైనట్లు ఆమె వివరించారు. ఈ మేరకు రెండు రోజుల్లో మంజూరు ప్రతులను బాధిత కుటుంబాలకు పంపిణీ చేస్తామన్నారు.

పార్టీ గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లాలి

శృంగవరపుకోట, న్యూస్‌లీడర్ : పార్టీ గుర్తు గాజుగ్లాసును ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని మాజీ మంత్రి పి.బాలరాజు అన్నారు. ఆయన పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నియోజకవర్గ నాయకుడు వబ్బిన సత్తిబాబు ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు రమణ, చంటి, ఎర్నిబాబు, రావాల సత్తిబాబు, పులిబంటి సంతోష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పంచ గ్రామాల సమస్యను పరిష్కరించాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖనగర పంచగ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం 2014 జూన్ 12న విశాఖలో వెల్లడించిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతో ప్రభుత్వం ఏర్పడి 1600 రోజులు దాటినా సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. 1996లో సింహాచల దేవస్థానంకు ఇచ్చిన రైత్వారీ పట్టాలుచెల్లవని, సర్వే-సెటిల్‌మెంట్ కమిషనర్, విశాఖ ఆర్డీఓ, కోర్టు ముగ్గురుఅధికారుల త్రిసభ్య కమిటీ నివేదికలో తెలిపినా ప్రభుత్వం ఎటు చర్య చేపట్టకపోవడం వల్లనే ఈ సమస్యకు పరిష్కారం లభించడం లేదని విమర్శించారు. సింహాచల దేవస్థానం క్రయ విక్రయాలు చేస్తోందని, ఇళ్ల యజమానులకు మాత్రం క్రయ విక్రయాలకు నిర్భంధాలకు అనుమతి నివ్వడంలేదని ఆరోపించారు. ఎస్టేట్ ఎబాలిషన్ చట్టం 1948 ప్రకారం ఈ సమస్యను పరిష్కరించవచ్చని సూచించారు. 1996పట్టాలను రద్దుచేయడం, రైతులకు ఇళ్ల యజమానులకు హక్కుదారులుగా గుర్తించి క్రయ విక్రయాలకు అనుమతించడం, 27 సర్వే నెంబర్‌లో పట్టాలు ఇవ్వడం ద్వారా సమస్యకు పరిష్కారం లభిస్తుందని సూచించారు.

స్త్రీల అభ్యున్నతికి కొత్త పార్టీ ఆవిర్భావం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సంఘంలో స్త్రీ గౌరవం, ప్రజాస్వామ్య, కృతజ్ఞతాభావనలను మరింత వ్యాప్తి చేయడానికి, రమాబాయి అంబేద్కర్ సాహితీ వేదిక ఆవిర్భవించింది. ఈ సందర్భంగా కొండేపూడి నిర్మల రచనలపై విశ్లేషణాత్మక చర్చ కొనసాగించారు. ఈ కార్యక్రమానికి సావిత్రిబాయి పూలే ఛారిటబుల్‌ట్రస్ట్ సభ్యురాలు జి సీతా మహాలక్ష్మి గౌరవ అతిథిగా వ్యవహరించారు. ఈ సాహితీ వేదికకు ఏయూ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ డి నటరాజ్ కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. వ్యాసాల సమీక్షకులుగా పీఒడబ్ల్యు ఎం.లక్ష్మి, సిఐటియు కార్యదర్శి పి మణి, జనసాహితి సభ్యురాలు జి ఉష్న, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. స్పందన తదితరులు పాల్గొన్నారు. సాహిత్యం, కళలు, సాంస్కృతిక వికాసం ద్వారా స్త్రీ గౌరవం, ప్రజాస్వామ్య, కృతజ్ఞతా భావాలు వెల్లివిరియడానికి ఈ వేదిక ప్రముఖ పాత్ర వహిస్తుంది.

సంస్కృతి సాంప్రదాయాల పునరుద్ధరణే లక్ష్యం

శృంగవరపుకోట న్యూస్‌లీడర్: నేడు మన దేశం శాస్త్ర,సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్నప్పటికీ కొరవడుతున్న నైతికత, మానవత, సంస్కృతి సాంప్ర దాయాలను పునరుద్ధరించాలన్న లక్ష్యంతో సుపధ సంస్థ పనిచేస్తుందని సంస్థ వ్యవస్థాపకులు యువిఎస్.ఎన్.రాజు అన్నారు. ఎస్.కోటలో జడ్పీ బాలికోన్నత పాఠశాలలో సుపధ ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. 15 పాఠశాలల నుంచి 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారికి బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు రాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కార్యకర్తల సహకారం అంద కల్లే గత 15 సంవత్సరాలుగా 35వేలమందికి పైగా విద్యార్థులు సుపధ ప్రతిభ పరీక్షల్లో పాల్గొన్నారని తెలిపారు.

రుణాలు మంజూరు చేయాలి

పాచిపెంట, న్యూస్‌లీడర్: తెలుపు రేషన్ కార్డు కలిగిన తెలగ కులస్థులందరికీ బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు చెనమల్లు ప్రసాదరావు డిమాండ్ చేసారు. పాచిపెంటలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలగ కులస్తులలో తెలుపు రేషన్ కార్డు ఉండి అర్హులైనప్పటికీ రుణాలమంజూరులో జాప్యం జరగడం దారుణమని తక్షణమే అధికారులు రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు.

132 జీఓ రద్దు చేయాలని దీక్ష

పార్వతీపురం, న్యూస్‌లీడర్: గిరిజన సంక్షేమ శాఖలో ప్రధానోపాధ్యాయుల ఆధికారాలకు కత్తెర వేసే ప్రభుత్వఉత్తర్వు 132ను రద్దు చేయాలని కోరుత గిరిజన సంక్షేమ ఉపాధ్యాయసంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలుచేపట్టి నట్టు సంఘం నాయకుడు నందివాడ కృష్ణబాబు తెలిపారు. ఆశ్రమ పాఠ శాలల ప్రధానోపాధ్యాయుల అధికారాలను సహాయ గిరిజన సంక్షేమాధి కారులకు బదలాయింపును తక్షణం నిలుపుదల చేయాలని డిమాండ్ చేసారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

బాడంగి, న్యూస్‌లీడర్: మండలంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం తుది దశకు చేరుకుందని తాహసీల్దార్ జనార్దనరావు తెలిపారు. గతంలో వచ్చిన వినతుల మేరకు ఇప్పటికే పొట్టేర, గొల్లాది తదితర గ్రామాల్లో పంపిణీ చేసామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామన్నారు. భూదార్, సాదాబైనామాల ప్రక్రియను వేగవంతం చేసామని, భూదార్ అమలైతే రైతులకు ఆధార్‌తో సమానమని, భవిష్యత్తులో భూ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉండదన్నారు.

స్నేహమేరా జీవితం!



మాదుగుల, న్యూస్‌లీడర్: "స్నేహ బంధమూ ఎంత మధురమూ" అంటూ హాయ్ హాయిగా మాదుగులలో వన భోజన కార్యక్రమం నిర్వహించారు 1977నం. పదవ తరగతి విద్యార్థులు. ఆదివారం మాదుగుల ఉబ్బ లింగస్వామి దేవాలయం సమీపంలో టేకు తోటలో 1977 సంవత్సరంలో స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ప్రతి సంవత్సరంలాగే వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించా రు. గత 35 సంవత్సరాలుగాను, ఇంకా చెప్పాలంటే నలభై సంవత్సరాలుగా సహాధ్యాయులుగా ఉన్న 25 మంది విద్యార్థులు స్థానికంగా ఉన్న వారితో పాటు వివిధ ప్రాంతాలలో ఉద్యోగాలు చేసుకుంటున్న వారందరూ పాఠశాలలో చదువుకున్న అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం "స్నేహ మేరా జీవితం! స్నేహమేరా శాశ్వతం!!" అంటూ కలు స్తారు. కాసేపు తోడు స్థానికంగా ఉన్న మరికొంతమంది స్నేహితులకు కూడా వారితో పాలుపంచుకుంటున్నారు. ప్రస్తుతం సర్వీసులో అదనపు పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న డి సాయిబాబా మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులు అంతా కలిసి వారి బాగోగులను గుర్చి ప్రతి సంవత్సరం చెప్పుకుంటున్నామన్నారు. ఈ సమూహంలో కాలప్రవాహంలో 4, 5 గురు మమ్మల్ని వీడి పైలోకాలకు పోయినా వారిని కూడా తలుచుకుని టూ జీవితంలోని మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకుం టున్నామన్నారు. అందరి శుభకార్యాలకే కాకుండా ఎవరు ఏ కష్టంలో ఉన్న సహాయం చేయడం ఈ మిత్ర బృందం నైజం. విజయవాడలో జిల్లా సైనిక సంక్షేమ అధికారిగా పని చేయుచున్న వి రాజారావు మాట్లాడుతూ తమ సహాధ్యాయుల్లో 10,15 మంది మాదుగుల గ్రామంలోనే ఉంటున్నారని, ఇతర ప్రదేశాలలో ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకుంటున్న వారు సైతం వాట్సాప్ ద్వారా గ్రూపును ఏర్పాటు చేసుకొని క్షేమ సమాచారాలను తెలుసు కుంటున్నామన్నారు. వీరి మైత్రిని చూసి గ్రామంలో మరి కొంత మంది విద్యార్థులు కూడా వారిబాటనే అనుసరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ వీరి స్నేహబంధం ఎంతో మధురంగా ఉంటుందని చెప్పక తప్పదు. రాను రాను సంవత్సరం మహిళా స్నేహితు రాళ్ళు, కుటుంబా లతో సహా వనభోజనాలు పెట్టుకోవాలని వీరు నిర్ణయించుకున్నారు. వరహాలరావు ప్రకాశంధర భాస్కర్ ప్రసాద్ బదిరి కప్పోజి వెంకటరావు సత్యారావు విశ్వ నాథం విశ్వేశ్వరరావు లక్ష్మణరావు ఇతర సహాధ్యాయులు 1977 పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు అందరిని ఇక్కడ కలపాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. గ్రామ మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు ప్రతిసారీ హాజరై వీరికి సంఘీభావం ప్రకటిస్తూ ఉన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

సాలూరు, న్యూస్‌లీడర్: పట్టణంలోని దబ్బివీధి రామమందిరం వద్ద పలువురు పేదలకు దుస్తులను పంపిణీ చేసారు. ఏటా భోగి రోజున దాతలనుంచి సేకరించిన మొత్తంతో పేదలకు దుప్పట్లు,చీరలు, బియ్యం, తువ్వాలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందని లావేటి సన్యాసిరావు, తెర్లాపు రమణారావు, గిడిజాల పోలారావు, తదితరులు తెలిపారు.

లఘు చిత్రం ప్రదర్శన

బొబ్బిలి న్యూస్‌లీడర్: బొబ్బిలి ఫిలింక్లబ్ ఆధ్వర్యంలో చిట్టితల్లి జాగ్రత్త లఘు చిత్రాన్ని స్థానిక వాసు కళాశాలలో ప్రదర్శించారు. పట్టణ సిఐ మోహనరావు స్విచ్ ఆన్‌చేసారు. అత్యాచారాలు, దాడులు,గృహహింస వంటి వాటితో మహిళలు పడుతున్న ఇబ్బందులు, వాటిని ఎదుర్కొనేందుకు తీసుకోవల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. క్లబ్ అధ్యక్షులు విజయమోహనరావు నిర్మాతగా వ్యవహరించారు. లైంగిక వేధింపులు, పోలీసులు అందిస్తున్న సేవలపై సిఐ విద్యార్థినులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

ఇంకుడు గుంతల పనుల పరిశీలన

సాలూరు, న్యూస్‌లీడర్: మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఇంకుడు గుంతల నిర్మాణ పనులను జాతీయ ఉపాధిహామీ పథకం ఏపీఓ లక్ష్మీపతిరావు పరిశీలించారు. మండలంలో 29 పంచాయితీల్లో నెరిసి సువరు 185 ఇంకుడుగుంతల నిర్మాణం కొత్తగా చేపట్టారు. భవిష్యత్తులో గ్రామాల్లో నీటికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే బోర్ల వద్ద నీరుఇంకేలా గుంతలు తీసారు. తాజాగా ఇళ్లనుంచి వచ్చే వాడుక నీరు ఇంకేలా ఈ గుంతలను ఏర్పాటు చేస్తున్నారు.

కార్మికుల పక్షపాతి ముఖ్యమంత్రి

కురుపాం, న్యూస్‌లీడర్: మోటారు కార్మికులకు మేలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమని స్థానిక మోటారు సంఘ నాయకులు శ్రీనివాసరావు, గంగులు,కృష్ణ అన్నారు. ఆటోలపై జీవితకాల పన్ను రద్దు చేయడంపై సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తంచేసారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అంధవరపు కోటేశ్వరరావు,కోలా రంజిత్‌కుమార్, బండిరాజు, జివి రమణమూర్తి పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
మంగళవారం 29-1-2019




'పథకాలు చివరి లబ్ధిదారుని వరకు చేరాలి'

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి: ప్రకృతిసేద్యంపై అధికారులు బాధ్యత తీసుకుని దృష్టి పెట్టాలని ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమంలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని.. పరిష్కారం చేయలేని వాటిని ఎందుకు చేయలేదో ప్రజలకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. అన్న క్యాంటీన్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆదరణ, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై క్షుణ్ణంగా సమీక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా చూడాలన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు ఏం చేయగలుగుతామో ఇప్పట్నుంచే ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు సూచించారు. ఏ కార్యక్రమం చేసినా ప్రజల్లో సంతృప్తిశాతం పెరగాలని.. జనాభా దామాషా ప్రకారం పేదరిక నిర్మూలన కార్యక్రమాలు ముమ్మరం చేస్తామని కలెక్టర్లతో చెప్పారు. సమాజంలో ఎవరూ మేం పేదవాళ్లం.. మాకు గుర్తింపు లేదని బాధపడే పరిస్థితి ఉండకూడదన్నారు. అగ్రవర్ణాలలో ఉన్న పేదలకు కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని సీఎం స్పష్టం చేశారు.

ఆర్టీసీకి ఫైన్!



నల్గొండ: ఓ మహిళ కట్టుకున్న పట్టుచీర ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యంతో చిరగటంతో వినియోగదారుల ఫోరం రవాణా సంస్థకు రూ.3వేల జరిమానా విధించింది. నల్గొండ జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నల్గొండకు చెందిన కట్టెకోల నరసింహారావు, వాణిశ్రీ దంపతులు హైదరాబాద్లో వివాహానికి హాజరయ్యేందుకు 2018 ఆగస్టు 26న ఇక్కడి బస్టాండ్లో సూపర్లగ్జరీ బస్సు (టీఎస్05జెడ్ 0188) ఎక్కారు. బస్సు ప్రవేశద్వారం వద్ద బయటకు తేలిన రేకు తగిలి వాణిశ్రీ పట్టుచీర కొంచెం చిరిగింది. తర్వాత బస్సు ఎక్కిన మరో మహిళ చీరా అలాగే చిరిగిపోయింది. ఆ రేకును సరిచేయాలని డ్రైవర్కు నరసింహారావు దంపతులు చెప్పగా అది డిపో సిబ్బంది పని అని బదులిచ్చారు. డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో నరసింహారావు నల్గొండలోని వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించారు. టికెట్, బస్సు, బయటకు తేలిన రేకు, చిరిగిన చీర ఫొటోలను సాక్ష్యంగా సమర్పించారు. విచారణ చేపట్టిన ఫోరం.. ఆర్టీసీ లోపాలను ధ్రువీకరించింది. పట్టుచీరకు రూ.2 వేలు, ఇతర ఖర్చులకు మరో రూ.1,000 జరిమానాను ఈ నెల 18న విధించింది.

తిరుపతిలో ఎపిడబ్ల్యుజెఎఫ్ భారీ ర్యాలీ



తిరుపతి : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపి డబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యంలో తిరుపతిలో సోమవారం ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర 4 వ మహాసభలు ప్రారంభమయ్యాయి. ముందుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో తిరుపతి ఆర్టిసి బస్టాండ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం నుండి రామతులసి కళ్యాణ మండపం వరకూ జర్నలిస్టులంతా భారీ ర్యాలీగా కదం తొక్కారు. తిరుపతి వీధులన్నీ జర్నలిస్టుల నినాదాలతో మారుమోగుతున్నాయి. ర్యాలీ అనంతరం జెండాను ఆవిష్కరించి సభను ప్రారంభించనున్నారు.

గోవా తీరంలో ఎంజాయ్ చేస్తున్న రాహుల్



పనాజీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు, పార్టీ కార్యక్రమాలతో తీరికలేకుండా గడిపిన కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రస్తుతం గోవా విహారయాత్రకు వచ్చారు. తన తల్లి సోనియా గాంధీతో కలిసి ఆదివారం గోవా టూర్ వచ్చారు. తన వ్యక్తిగత భద్రతా సిబ్బంది లేకుండా సాధారణ పర్యాటకుడిలాగా గోవా తీరంలో ఎంజాయ్ చేస్తున్నాడు.

సౌత్ గోవాలో సీఫుడ్‌కు పేరుగాంచిన వార్ఫ్ రెస్టారెంట్‌కు సోనియాతో కలిసి రాహుల్ లంచ్ చేశాడు. ఈ సందర్భంగా అక్కడివచ్చిన కొంతమంది పర్యాటకులు రాహుల్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి కనబరిచారు. గోవాకు చెందిన ఫేమస్ డెంటిస్ట్ రచనా ఫెర్నాండెజ్ తన బంధువులతో కలిసి అదే రెస్టారెంట్‌కు భోజనం చేసేందుకు వచ్చింది. అక్కడా రాహుల్ కనబడటంతో అతనితో సెల్ఫీ దిగి తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్ చేసింది. మీతో(రాహుల్) ఫొటో దిగాలని ఉందని నేను అడగ్గానే..

బిల్లు కట్టి వచ్చిన తర్వాత సెల్ఫీ దిగుతానని తనతో రాహుల్ చెప్పారని ఫెర్నాండెజ్ తెలిపారు. రాహుల్, సోనియా మూడో రోజుల గోవా టూర్‌కు వచ్చారు.





పార్టీ బీసీ నేతలతో వైఎస్ జగన్ కీలక భేటీ

హైదరాబాద్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో కీలక భేటీ అయ్యారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక విషయాలు చర్చించినట్టు సమాచారం. ఈ భేటీలో వైఎస్సార్ సీపీ కీలక నేతలు జంగా కృష్ణమూర్తి, బొత్స సత్యనారాయణ, జోగు రమేష్, పార్థసారథి, పిల్లి సుభాష్ చంద్రబోస్, మేపిదేవి వెంకటరమణ, విజయసాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జయలలిత బ్యాంకు ఖాతాల్లో జమవుతోన్న నగదు



చెన్నై : టిఎన్ మాజీ సిఎం జయలలిత చనిపోయి రెండేళ్లు గడిచినా.. ఆమె బ్యాంకు ఖాతాల్లో మాత్రం ప్రతి నెలా నగదు జమ అవుతోందని ఆదాయ పన్ను శాఖ అధికారులు వెల్లడించారు. జయ లలితకు చెందిన సొంత భవనాల్లో నివసిస్తున్నవారు.. షాపులు నిర్వహిస్తున్నవారు ప్రతి నెలా ఆమె బ్యాంక్ ఖాతాలకు అద్దెను చెల్లిస్తు న్నట్లు చెప్పారు. జయలలిత రూ. 16.74 కోట్లకు పైగా ఆస్తి పన్నులు చెల్లించని కారణంగా ఆమెకు చెందిన 4 స్థిరాస్తులను అటాచ్ చేసినట్లు వారు పేర్కొన్నారు.

'ఉడి' సినిమాను ప్రశంసించిన నిర్మల సీతారామన్





బెంగళూరు : మెరుపు దాడుల నేపథ్యంలో బాలీ వుడ్‌లో 'ఉడి : ది సర్జికల్ స్ట్రయిక్స్' సినిమా తెరకెక్కిన సంగతి తెలిసిందే. విక్కి కౌశల్, యామీ గౌతమ్, పరేష్ రావల్, మోహిత్ రైనా ప్రధాన పాత్రలుగా తెరకెక్కిన ఈ చిత్రం హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ క్రమంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి నిర్మల సీతారామన్.. ఆదివారం మాజీ ఆర్మీ ఉద్యోగులతో కలిసి ఈ చిత్రాన్ని చూశారు. సినిమా బాగుందంటూ ప్రశంసలు కురిపించారు. అనంతరం 'పవర్ ప్యాక్డ్ మూవీ. యామీ గౌతమ్, విక్కీ కౌషల్, పరేష్ రావల్, మోహిత్ రైనా తమ అద్భుత నటనతో సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లారు' అంటూ నిర్మల సీతారామన్ ట్వీట్ చేశారు. దాంతో పాటు సినిమాలో విక్కీ కౌశల్ చెప్పిన క్యాచీ డైలాగ్.. 'హౌ ఇజ్ ద జోష్' అంటూ థియేటర్‌లో నినదాలు చేసిన వీడియోను కూడా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో తెగ వైరలవుతోంది. 'నిర్మలాజీ.. హీరో కన్నా మీరే చాలా పవర్‌ఫుల్‌గా ఈ డైలాగ్ చెప్పారు' అంటూ అభినందిస్తున్నారు నెటిజన్లు. సెప్టెంబరు 18, 2016 లష్కర్ ఏ తోయిబా టెర్రరిస్టులు తెల్లవారుజామున వాస్తవాధీన రేఖ దాటి భారత్‌లోకి వచ్చి, 'ఉడి' ప్రాంతంలో దాడులకు తెగబడింది. ఈ ఘటనలో బిహార్‌కు చెందిన ఆరవ బెటాలియన్‌లోని పందొమ్మిది మంది జవానులు అమరులయ్యారు. ఇందుకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది.

పెళ్లి కోసం మంచులో నడుచుకుంటూ..




డెహ్రాడూన్: సాధారణంగా పెళ్లిలో వరుడిని వివాహ వేదిక వద్దకు తీసుకొచ్చే తతంగాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. కొన్ని పెళ్లిళ్లలో వరుడు గుర్రంపై కూర్చుని భాజాభజంత్రిల మధ్య వధువు ఇంటికి వస్తాడు. అయితే ఉత్తరాఖండ్‌లోని ఈ వరుడు మాత్రం తన పెళ్లి కోసం 6 కిలోమీటర్లు మంచులో నడుచుకుంటూ వెళ్లాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. రుద్రప్రయాగ జిల్లాలోని త్రియుగినా రాయణ్ గ్రామానికి చెందిన రజ్‌నీశ్ కుర్మాచలికి మరో గ్రామానికి చెందిన యువతితో వివాహం నిశ్చయ మైంది. ఈ నెల 25న మక్కు మఠంలో వీరి వివాహం జరిపించేందుకు పెద్దలు నిశ్చయించారు. దీంతో గత శుక్రవారం వరుడితో పాటు మరో 80 మంది బంధు వులు వాహనంలో మక్కు మఠం బయల్దేరారు. అయితే మంచు కారణంగా రహదారులు మూతబడటంతో వీరి వాహనం ముందుకు వెళ్లలేకపోయింది.

దీంతో వరుడి కుటుంసభ్యులు కాలినడక వెళ్లేం దుకు సిద్ధమయ్యారు. అయితే అది అంత సులువైన పనేం కాదు. పెళ్లి మండపానికి వెళ్లాలంటే 6 కిలోమీటర్లు నడవాలి.

పైగా దారంతా మంచుతో కప్పేసి ఉంది. అయినప్పటికీ వెనుకాడకుండా వరుడు, అతడి మేనమామ, అక్కాచెల్లెళ్లు, కొంతమంది పెద్దలు కలిసి మంచులో నడుచుకుంటూ పెళ్లివేదిక దగ్గరకు వెళ్లారు. ఎలాంటి అవాంతరం లేకుండా అనుకున్న ముహూర్తానికే పెళ్లి జరగడంతో ఇరు కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి.

పెట్రోల్ దాడిలో మహిళకు తీవ్ర గాయాలు



నెల్లూరు, వాకాడు: వాకాడు మండలం నెల్లిపూడి పంచాయతీ వెంకటరెడ్డిపాళెం గ్రామానికి చెందిన ఓ మహిళపై ఆదివారం రాత్రి వాకాడు పంచాయతీ గొల్లపాళెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పెట్రోలు పోసి నిప్పుటించిన ఘటనలో మహిళకు తీవ్ర గాయాల య్యాయి. పోలీసుల వివరాల మేరకు వెంకటరెడ్డి పాళెం గ్రామానికి చెందిన ఓ 28 ఏళ్ల మహిళకు వివాహమై భర్త చనిపోయి ఒంటరిగా జీవిస్తోంది. ఈ క్రమంలో గొల్లపాళెం గ్రామానికి చెందిన కావలి కృష్ణయ్య అనే వ్యక్తి ఆమెతో కొద్దికాలంగా సన్నిహి తంగా ఉంటున్నాడు. వీరిద్దరి మధ్య ఆదివారం కొంత వివాదం చోటుచేసుకోవడంతో తట్టుకోలేని కృష్ణయ్య వాకాడు గురకుల పాఠశాలకు వెళ్లే రహదారి వద్దకు రమ్మని ముఖం, చాతీపై పెట్రోలుపోసి నిప్పు అంటించి పారిపోయాడు. తీవ్ర గాయాలపాలైన మహిళ కేకలు వేయడంతో స్థానికులు వాకాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.


అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం కోటకు తరలించారు. బాధితురాలు, బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రఘునాథ్ తెలిపారు.

జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం..



హైదరాబాద్: నగరంలోని జూబ్లీహిల్స్లో మందుబాబులు కారుతో బీభత్సం సృష్టించారు. మితిమీరిన వేగంతో దూసుకుపోతూ.. మెట్రోపిల్లర్ను ఢీకొట్టారు. అదృష్టం బాగుండి సమయానికి ఎయిర్బెలూన్లు తెరుచుకోవడంతో కారులోని ముగ్గురు వ్యక్తులకు ప్రాణాపాయం తప్పింది. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు-36 నుంచి కొండాపూర్కు వెళ్తుండగా ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. ఈ సమయంలో కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు తాగిన మత్తులో ఉన్నట్టు తెలుస్తోంది. మద్యం మత్తులో ఉండటం, అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్ల కారు స్టీరింగ్ అదుపుచేయలేక.. రోడ్డు మీద బీభత్సం సృష్టించారు. మితిమీరిన వేగంగా అజాగ్రత్తగా కారు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చెప్తున్నారు. ఈ ప్రమాదంలో ఏకంగా కారు డ్రైవింగ్ సీటు వైపున్న టైరు ఊడిపోయింది. కారులో ఉన్న కొండాపూర్కు చెందిన జయంత్, పవన్తోపాటు మరో వ్యక్తికి తీవ్ర గాయలయ్యాయి. అదృష్టం బాగుండి సమయానికి ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో ముగ్గురికీ ప్రాణాపాయం తప్పింది. గాయపడ్డ ముగ్గురిని మాదాపూర్ లోని ఓ ఆస్పత్రికి తరలించారు. జూబ్లీహిల్స్ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదుచేసుకొని విచారణ చేపట్టారు.

కప్పేసిన పొగ మంచు.. 16 రైళ్లు ఆలస్యం



న్యూఢిల్లీ: ఉత్తర భారతాన్ని చలిపులి వణికి స్తోంది. చలితీవ్రత పెరగడంతో దేశ రాజధాని ఢిల్లీలో దట్టమైన పొగ మంచు అలుముకుంది. దీంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. పొగ మంచు కారణంగా 16 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. పలు రైళ్లను అధికారులు రద్దు చేశారు. పొగమంచు కార ణంగా విమాన సర్వీసులకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఒకవైపు చలి, మరోవైపు ఆలస్యం కార ణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. ఇక రహదారులపై కూడా పొగ మంచు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. వాహనాల హెడ్లైట్లు వేసుకున్నా ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడింది. ఉదయం బయటకు రావాలంటే స్థానికులు జంకుతున్నారు. అత్యవసరమైతే తప్ప రోడ్లమీదకు రావడం లేదు.

ఛోక్సీ కోసం ఏ భారత అధికారులు రావట్లేదు



ఆంటిగ్వా: పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) కుంభకోణంలో ప్రధాన నిందితుల్లో ఒకరైన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీని భారత్‌కు తీసుకొచ్చేందుకు ఈడీ, సీబీఐ అధికారుల బృందం త్వరలో ఆంటిగ్వా వెళుతున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై స్పందించిన ఆంటిగ్వా ప్రభుత్వం.. ఛోక్సీ కోసం భారత్ నుంచి అధికారులు వస్తున్నట్లు తమకు ఎలాంటి అధికారిక సమాచారం లేదని స్పష్టం చేసింది.

ఈ వ్యవహారంపై ఆంటిగ్వా ప్రధాని కార్యాలయం చీఫ్ ఆఫ్ స్టాఫ్ లయన్ మాక్స్ హాస్ట్ ఓ ఆంగ్ల మీడియాతో ఫోన్ ద్వారా మాట్లాడారు. 'భారత్ నుంచి అధికారుల బృందం వస్తుందని మాకు ఎలాంటి సమాచారం లేదు. మా ప్రభుత్వం కూడా ఛోక్సీని వెళ్లిపొమ్మనే చెబుతోంది. అతడు మా దేశానికి అనవసర ప్రచారం తప్ప ఏమీ ఇవ్వలేదు. అయితే ఛోక్సీ వ్యవహారం ఆం టిగ్వా కోర్టుల ముందు ఉంటే మాత్రం అతడిని భారత్‌కు పంపించడం సాధ్యం కాదు' అని లయన్ హాస్ట్ తెలిపారు. పీఎన్‌బీ కుంభకోణం వెలుగులోకి రావడానికి ముందే ఛోక్సీ దేశం విడిచి వెళ్లిపోయాడు. ప్రస్తుతం ఆంటిగ్వాలో ఉంటున్న ఇతడిని భారత్‌కు రప్పించేందుకు దర్యాప్తు సంస్థలు విస్తృత ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే ఛోక్సీపై రెడ్ కార్నర్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. తాజాగా ఛోక్సీని తీసుకొచ్చేందుకు ఈడీ, సీబీఐ అధికారులు కొందరు త్వరలో ప్రత్యేక ఎయిరిండియా విమానంలో కరేబియన్ దీవులకు వెళ్లనున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి.

గడ్డర్ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

పశ్చిమ గోదావరి : గడ్డర్ను ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ఘటన సోమ వారం ఉదయం నిడద వోలు ఓవర్ బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. నిడదవోలు ఓవర్ బ్రిడ్జి వద్ద భారీ వాహనాలు వెళ్లకుండా ఉండేందుకు వంతెన ముందు భాగంలో ఏర్పాటు చేసిన ఇనుప స్తంభం (గడ్డర్) ను, ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో ఆ బ్రిడ్జిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు తీవ్రంగా గాయపడిన వ్యక్తిని వెంటనే నిడదవోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఫిబ్రవరి 1న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంటులో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నది. ఈ నేపథ్యంలో ఈ నెల 30వ తేదీన లోక్సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు ఈ నెల 31వ తేదీన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు.

లాలూ ప్రసాద్ యాదవ్‌కు బెయిలు మంజూరు



దిల్లీ: ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు దిల్లీ కోర్టు బెయిలు మంజూరు చేసింది. ఐఆర్‌సీటీసీ కుంభకోణం కేసులో లాలూతో పాటు ఆయన సతీమణి రబ్రీ దేవి, కుమారుడు తేజస్వి యాదవ్‌లకు కూడా కోర్టు బెయిలు ఇచ్చింది. నిందితులకు ఒక్కొక్కరికి రూ.లక్ష, ఒకరి పూచికత్తుతో ప్రత్యేక న్యాయమూర్తి అరుణ్ భరద్వాజ్ వారికి బెయిల్ మంజూరు చేశారు.

నిందితులైన లాలూ, రబ్రీ దేవి, తేజస్వి యాదవ్‌లకు కోర్టు జనవరి 19న మధ్యంతర బెయిలును పొడిగించింది. ఆ గడువు నేటితో ముగుస్తుంది. దీంతో వారు మళ్లీ కోర్టును ఆశ్రయించారు. కాగా కోర్టు వారికి బెయిలు ఇచ్చింది. రెండు ఐఆర్‌సీటీసీ హోటల్స్‌ను అక్రమంగా ప్రైవేటు సంస్థలకు కాంట్రాక్టుకు ఇచ్చారని, ఇందులో అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది.

ఆర్టిసి కార్మికుల ఒక్క రోజు సామూహిక నిరాహార దీక్ష


పశ్చిమ గోదావరి : ఎపిఎస్ఆర్టిసి కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నరసాపురం డిపో వద్ద సోమవారం ఒక్క రోజు ' సామూహిక నిరాహార దీక్ష ' చేపట్టారు. ఈ దీక్షలను సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ నెక్కంటీ సుబ్బరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 6 వ తేదీ నుండి నిర్వహించనున్న ఆర్టిసి సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఉత్తరప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్

లక్నో : ఉత్తరప్రదేశ్లోని అమ్రో జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో ఒక కానిస్టేబుల్ మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. శివావతార్ అనే నిందితుడు అమ్రో జిల్లాలో దాగి ఉన్నాడన్న సమాచారం మేరకు పోలీసులు గాలింపులు చేపట్టారు. అదే సమయంలో నిందితుడు కాల్పులకు దిగినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఎన్కౌంటర్లో కానిస్టేబుల్ హర్ష చౌదరికి తీవ్ర గాయాలవడంతో మృతిచెందగా, నిందితుడు శివావతార్ కూడా ఆస్పత్రిలో మృతిచెందినట్లు అధికారులు తెలిపారు.

కాగా, మృతిచెందిన పోలీస్ కానిస్టేబుల్ కుటుంబానికి నష్టపరిహారం కింద రూ. 40 లక్షలు అతని భార్యకు, మరో రూ. 10 లక్షలు అతని తల్లిదండ్రులకు ప్రకటించారు. అలాగే అతని కుటుంబసభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇస్తామని యుపి సిఎం యోగి పేర్కొన్నారు.

సిగరెట్ కాల్చిన పైలట్.. 51 మంది మృతి



కాఠ్‌మాండూ: కాక్‌పిట్‌లో విమానం నడుపుతున్న పైలట్ సిగరెట్ కాల్చడం వల్ల ఆ విమానం ప్రమాదానికి గురై 51 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన గత ఏడాది మార్చిలో నేపాల్‌లో చోటుచేసుకోగా.. దర్యాప్తు అనంతరం ప్రమాదానికి గల కారణాలు తాజాగా వెల్లడయ్యాయి. కాక్‌పిట్‌లో పొగ తాగడం వల్లే ప్రమాదం జరిగిందని అధికారులు విచారణలో తేల్చారు. యూఎస్-బంగ్లా విమానయాన సంస్థకు చెందిన బంబార్డియర్ యూబీజీ-211 విమానాన్ని గత ఏడాది మార్చి 12న నేపాల్‌లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండింగ్ చేస్తుండగా ప్రమాదం జరిగి విమానంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో నలుగురు సిబ్బంది సహా 51 మంది చనిపోయారు. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో మొత్తం 67మంది ఉన్నారు. ఘటన జరిగిన సమయంలో ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. దీంతో అధికారులు దర్యాప్తు కోసం ప్యానెల్ ఏర్పాటు చేశారు. విచారణ చేపట్టిన ప్యానెల్ కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ పరిశీలించింది. విమానం నడుపుతున్న సమయంలో పైలట్ నిబంధనలకు విరుద్ధంగా కాక్‌పిట్‌లోనే పొగ తాగినట్లు గుర్తించారు. కాక్‌పిట్‌లోని సిబ్బంది నిర్లక్ష్యం, ల్యాండింగ్ సమయంలో పరిస్థితిపై అవగాహన కోల్పోవడం కారణంగా విమానం క్రాష్ ల్యాండ్ అయినట్లు తెలిపింది. పైలట్ సిగరెట్ తాగడం వల్లే ప్రమాదం జరిగిందని అధికారులు నిర్ధారించారు.

అదరహో హాస్యదర్బార్





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ పౌర గ్రంధాలయంలో ఏర్పాటుచేసిన హాస్యదర్బార్ ఆద్యంతం అదరహో అనిపించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా లీడర్ పత్రిక ఎడిటర్ వివిరమణమూర్తి, వెలగల పద్మజారెడ్డి, ఐ.ప్రసన్నకుమార్, డా.వి.చిట్టిబాబు, వి సాయివెంకట్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.. ప్రజలు దైనందిన జీవితంలో ఎన్నో ఆటు పోటులను తట్టుకుంటు న్నారని అటువంటి వారికి హాస్య ప్రధాన ఘట్టాలు ఎంతో అవసరమని వక్తలు అభి ప్రాయపడ్డారు. ఈ సందర్భంగా హాస్య దర్బార్ కళాకారులు కోరుకొండ రంగా రావు, జివి త్రినాధ్, పోర్టు శేషు, బొట్టా నాగేశ్వరరావు, ప్రసాదరావు, భాస్కరరావు, రమ, మల్లిక, జోషిత తదితరులు ప్రదర్శించిన వివిధ స్కిట్లు, డోనాల్డ్ డక్‌షో, చిన్నారులు ప్రదర్శించిన వెస్టన్ డ్యాన్స్‌బీ, మాస్టల్ అఖిల్ జాజ్ వాయిద్యం ఆహూతులను సమ్మోహితులను చేసింది. ఈ కార్యక్రమానికి కొల్లుసోమేశ్వరరావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







టర్కీకు స్విమ్మర్ రవితేజ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : టర్కీలో జరిగే ఇండో-టర్కీ మాస్టర్స్ స్విమ్మింగ్ కాంపిటేషన్ 2019 పోటీల్లో విశాఖకు చెందిన స్విమ్మర్ గ్రంధి రవితేజ పాల్గొనున్నారు. టర్కీలోని ఫిబ్రవరి 1 నుంచి 3వతేదీ వరకు నిర్వహించే ఈ పోటీల్లో పాల్గొనేందుకు రవితేజ టర్కీ బయలుదేరి వెళ్లనున్నారు. ఈతల పోటీల్లో 25 నుంచి 29 సంవత్సరాల యువకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ పోటీలు టర్కీలోని ఎదిర్నే సిటీ స్విమ్మింగ్ పూల్ వేదికగా జరగనున్నాయి.







ఘనంగా వివేకానందుని జయంతి ఉత్సవాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీస్వామి వివేకానందుని జయంతి సందర్భంగా స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో రెండురోజులపాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అరుకు పాడేరులోని పేద గిరిజనులకు దుప్పట్లు, బియ్యంపంపిణీ చేశారు. పాడాలోని ఆంధ్రవనవాసి అనాధ ఆశ్రమంలో గల విద్యార్ధినీ విద్యార్ధులకు స్టడీమెటీరియల్, ప్లాంకులు అందచేసారు. వివేకానందుని జయంతిని పురస్కరించుకుని విద్యార్ధినీ విద్యార్ధు లకు భోజన సదుపాయం కల్పించారు. గిరిజన విద్యార్ధిని విద్యార్ధులతో ధింసా నృత్యాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో డిడి అగర్వాల్, సంస్ధ అధ్యక్షులు ఎస్.అప్పారావు, సంస్ధ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించడమే లక్ష్యం





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సేవలద్వారా చరిత్ర తిరిగిరాయడమే బ్రాండిక్స్ లక్ష్యమని సంస్ధ భారతీయ భాగస్వామి దొరస్వామి అన్నారు. స్ధానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో 50వ ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రోగులకు మార్గ నిర్దేశకాలు తెలియజేవారు. అల్పాహారం, తాగునీరు అందిం చించంతోపాటు కళ్లద్దాలు స్వయంగా అంద చేశారు. భారత కార్పొరేట్ చరిత్రలో 50 కంటి వైద్య శిబిరాలు నిర్వహించి చరిత్ర సృష్టించామన్నారు. ఇప్పటి వరకు 4వేల మందికి శస్త్రచికిత్సలు చేసి 15వేల మందికి కళ్లద్దాలు ఇచ్చినట్టు తెలిపారు. రెండు కళ్లు లేనివారిని తొమ్మిదిమందిని గుర్తించి అవసరమైన శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. 57 మందిని ఎంపిక చేసి బ్రాండిక్స్‌వాహనంలో శంకర ఫౌండేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో శంకర ఫౌండేషన్ వైద్యులు ప్రశాంతి, పాలిటెక్నికల్ కాలేజీ యాజమాన్యం సహాయ సహకారాలు అందించినట్టు తెలిపారు.

తెలుగు పాటకి వేటూరి మేస్త్రి

నేడు వేటూరి వర్ధంతి



(కొడుకుల శ్రీనివాస్)

ఆయన పాటలో అక్షరం అయినందుకు జన్మధన్యం అని తెలుగులో అక్షరాలన్నీ అల్లాడుతాయి..ఆ 'సుందర' గీతంలో ఆ పదం అయినా చాలు కదా పుట్టినందుకు అని తెలుగు పదాలు తపిస్తాయి..ఆ పాటలను పాడే గాత్రం అమృతం అంటే ఇదే కదా అని సేవిస్తాయి...ఆయన పాటల వినేందుకు అశేష తెలుగు శ్రోతల వీనులు విచ్చుకుంటాయి ..ఆయన తెలుగు పాటల పూదోటన చిరంజీవిలా సుమసుంధ పరిమళాలు విరజిమ్మే నిత్యవసంత సుమ రజం. ఆయనే మన పాటల మాంత్రికుడు వేటూరి.తెలుగు గీతాల పారిజాతాల మౌనసంగీతమో వేయి ప్రాణాల వేణుగానాల గీతగోవిందమో... అది తెలుగింటి కోవెలా మధువొలికేటి కోయిలా..అది పున్నాగపూల సన్నాయి బాల పూసంత వెన్నెల. మన వేటూరి వారి యమునా విహారి రాగాల ఊయల తెలుగు సినిమా పాటల స్వర్ణయుగానికి నాంది పలికిన ఘనుడు. తెలుగు పాటను దేశవ్యాప్తం చేసిన దిట్ట. తెలుగు నుడికారాలతో భావయుక్తమైన పాటలు రాసి తనకు తానే సాటి అని నిరూపించుకున్న పాటల తోటమాలి. తెలుగు భాషపై ఉన్న మమకారాన్ని, ప్రేమని పాటల రూపంలో చూపించి శ్రోతల మదిలో చెరగని ముద్ర వేసుకున్న పాటల రారాజు. కృష్ణా తరంగాలు, ఉప్పొంగే గోదావరులు, యమునా తీరాలు, హుబ్లీ సౌందర్యాలు అన్నీ తన పాటలో కనిపిస్తాయి ఏ పాట రాసినా అందులో ఏదో ఒకటి మనం పదిలపరచుకునేలాగా ఉంటుంది. విజయా గార్డెన్స్ లో ఒక చెట్టు కింద కూర్చుని వేటూరి చాలా పాటలు రాశారు. ఆ చెట్టుకి "వేటూరి పాటల చెట్టు" అని పేరు వచ్చింది. అయితే వేటూరి తన హృదయాన్ని ప్రేమనే మహావృక్షంగా మార్చి ఎన్నో తీయని పాటల పండ్లను పంచడం మనకు బాగా తెలిసిన విషయం.రవి కాంచని కాదు కవి గాంచని చోటును కూడా వేటూరి కాంచును తెలుగు పాటల ఝరి తెలుగు పద "పాట"వంపాటకి సాహితీ తేజాన్నీ ఉత్తేజాన్ని అద్దిన భావశిఖరి.నవరస భరిత గీతాన్ని మనకందించిన మహానుభావుని కి తెలుగు అక్షరం రుణపడిపోలేదూ.... వేటూరిని అపర త్యాగరాజుగా పండిత పామరలు కీర్తించే విధంగా గుర్తింపు తెచ్చిన చిత్రం "శంకరాభరణం" అదో సాహిత్య సంగీత సుగంధం..గ్రంధం.పండిత పామరలు కీర్తించే విధంగా గుర్తింపు తెచ్చిన చిత్రం "శంకరాభరణం" అదో సాహిత్య సంగీత సుగంధం..గ్రంధం.

సినిమాలో క్లైమాక్స్ సాంగ్ "దొరకున ఇటువంటి సేవ"గురువుగారు ఈ ఒక్క పాట తప్పా అన్నీ రాసేసారట. పని ఒత్తిడి వంశపార పర్యంగా సంక్రమించిన హైబీపీ షుగర్ ల కారణంగా చిన్న గుండె పోటుతో అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చేరారు. ఆ టైంలోనే పాట రాసిమ్మని విశ్వనాధ్ గారు కోరడంతో హాస్పటిల్ లోనే వేటూరి రాసిన అద్భుత గీతం ఇది. సన్నివేశం వివరించనక్కర్లేదు. పాట గురించి..దొరకున ఇటువంటి సేవనీ పద రాజీవముల చేరునిర్వాణ సోపాన మధిరోహణము చేయు త్రోవ..సేవ..దోవ అంత్యప్రాసతో పల్లవి అదిరింది, పద రాజీవములు అంటే భగవంతుని పాదాల చెంత పూజింపబడిన కలువ పువ్వులురాజీవనేత్రాలు అంటే కలువ పువ్వులాంటి కన్నులు అని అలాంటి పుష్ప పాదాల చెంతకి చేరుకోవడానికి తోవ ఏది? నిర్వాణ అంటే మోక్షం సోపానం అంటే మెట్లు అధిరోహణ అంటే ఎక్కడం మెత్తం మీద అయ్యా భగవాన్ జీ మోక్షమనే నిను చేరే మెట్లపై నన్ను ఎక్కించినీ పాదాల చెంతకు కలువ పువ్వువలే చేరే తోవ దొరుకుతుందా? అలాంటి సేవా భాగ్యం నాకు కలుగుతుందా? అని...ఈ పాట రాసిన తరువాత ఆసుపత్రిలోని వేటూరిని చూడటానికి ఆత్రేయ వచ్చి పాట చరణం విని నీ కేం పోయింది అంతపెద్ద పల్లవి రాసి పారేశావు..పాడిన వాడు గొంతు పగిలి చస్తాడన్నారట. దానికి వేటూరిసినిమాలో సందర్భం కూడాఅదే గురువా ఫ్అన్నారట.మరో పది జన్మలకైనామనకుదొరుకునా "వేటూరి" లాంటి కవి కాసిన చెట్టుకే రాళ్ళ దెబ్బలన్నట్లీ పాటలు రాసిన వేటూరికేవిమర్శల బహుమానాలుశ్వనాథ వారికి జ్ఞానపీఠాన్నిచ్చిన "కల్పవృక్షం" వెనుక రాముడున్నాడు. రంగనాయకమ్మ గారికి మరింత కీర్తి తెచ్చిన "విషవృక్షం" వెనుకా రాముడే ఉన్నాడు.రాముడి పని రాముడు చేసుకుపోతే, పొగిడి ఒకరూ, తెగిడి ఇంకొకరూ వాసికెక్కారు. ఆ రాముడంతటి వాడే ఈ సుందరరాముడు...

సుందరయ్య సేవ... సుకృతం



గంటి మురళీధర్

ఎక్కడ పాలకొండ.. ఎక్కడ పాటలకొండ.. అడవిలో వెదురు ముక్క అనల్లయ్య మోవిపై 'మురళి'రవం వినిపించినట్టు వీణాపాణి మానసపుత్రుడు వేటూరికి ఈ 'గంటి'శుశ్రూష చేయడమేమిటి? అంతటి మహానుభావుడితో పరిచయం అవడమే ఓఅదృష్టం అయితే ఆయనతో రెండు దశాబ్దాల పాటు కలిసి మెలిసి మెలగడం, ఆయన పాటలపై ఆయన నోటితో విశ్లేషణలు వినడం, సందేహాలు తీర్చుకోవడం పూర్వజన్మ సుకృతం కాకపోతే మరేంటి? ఆరుపదుల వయస్సులను ఈ దేహానికి, ఓ రెండు పదుల కాలం అలా వేటూరి సాంగత్యంలో క్షణాల్లో కరిగి పోయిందంటే అతిశయోక్తి కాదు. ఎన్ని ఊసులు, ఎన్ని జోకులు, ఎన్ని కథలు, ఎన్ని కథనాలు, ఎన్ని విశ్లేషణలు, ఎన్ని కావ్య సుమసుగంధ పరిమళాలు ఆయనతో ముచ్చటించి తరించాను. 'గంటి'వారు వచ్చారయ్యా! ఇక సందడే ఇల్లంతా' అని వేటూరి ఆప్యాయ పలకరింపు ఎలా మరిచిపోగలను. ఏమిచ్చి ఆయన రుణం కొంతైనా తీర్చుకోగలను. పాటల ఘనాపాటికి ఆ పాటలతో అభిషేకించి తరిద్దామని ఆయన సప్తపది జన్మదినోత్సవం విశాఖ సాగర తీరం అసూయ పడేలా జన అభిమాన తరంగాల నడుమ నాకు పిత్రు గురు సమానులైన కీ.శే,ఎంవిఎస్‌మూర్తి దివ్వ ఆశీస్సులతో, విశాఖ, విజయనగరం సంగీత అభిమానులు దాతల సహకారంతో మూడురోజులపాటు గురజాడ కళాక్షేత్రంలో 70 వేటూరి పాటల పల్లవులతో సినీ సంగీత దిగ్గజాల సుమధుర గాత్ర సౌరభంతో వీనుల విందుగా కళాతపస్వి చేత గండపెండేర ధారణతో నభూతో న భవిష్యతి అన్నరీతిలో వేటూరి రుణం ఈసమంతైన తీర్చుకోగలిగాను.ఈ సత్కారం నాకు భారతరత్నతో సమానమని వేటూరి మాటలు సదా మారుమ్రోగుతూనే ఉంటాయి. కాలం తో పరుగులు పెడుతున్న ఆయన పాట అకస్మాత్తుగా ఇదేరోజు ఆగిపోవడం వేటూరి అభిమానులకి నిజంగా ఆశనిపాతం. నాకు మరీను. ఆ మహానుభావుని అలా నిర్జీవంగాం చూడడం ఓ దురదృష్టం. కన్నీటిని దిగమింగుకుంటూనే వేటూరి పార్థివ దేహం నా భుజంపై మోసి స్మశానానికి తరలించాను. చితిమంటల చిటపటల మధ్య తెలుగు పాటల కోట కాలిపోయి పొగలా గాలిలో కలిసి పోటూ వేణువై వచ్చాను భువనానికి.. గాలినై పోతాను గగనానికి' అంటూ పంచభూత పరిష్వంగం అయిన వేళ, నాకళ్లలో తిరగాయి కన్నీటి సుడులు.. ఆయనని స్మరించుకోవడం తెలుగు పాటల అభిమానుల కర్తవ్యంగా భావించి ఆ సుందరరాముని వర్ధంతిని ఆయన చేవ్రాలిన సుమధుర గీతాలతో అర్చించుకునేందుకు ఈ కార్యక్రమం స్వరతరంగ్ వారి సౌజన్యంతో ఆత్రేయ కళాపీఠం సంయుక్తంగా నిర్వహిస్తోంది. వేటూరికి ఎంతో ఇష్టమైన సంగీత దర్శకుడు సాలూరి రాజేశ్వరరావు తనయుడు 'కోటి'కి వేటూరి పురస్కారం అందచేస్తున్నాం..

సాలూరు కోటికి వేటూరి పురస్కారం

వేటూరి సినీ సంగీత విభావరి ● పోస్టర్ ఆవిష్కరించిన ఎంపి కంభంపాటి హరిబాబు





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రఖ్యాత సినీ గేయ రచయిత వేటూరి సుందరరామ్మూర్తి 83వ జయంతి సందర్భంగా ఆత్రేయ స్మారక కళాపీఠం, స్వర తరంగ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 29న సినీ సంగీత దర్శకులు సాలూరు కోటికి వేటూరి స్మారక పురస్కారం ప్రదానం చేయనున్నట్లు ఆత్రేయ స్మారక కళాపీఠం ప్రధాన కార్యదర్శి గంటి మురళీధర్ తెలిపారు. ఆదివారం ఉదయం లాసన్స్‌బే కాలనీ లోని బిజెపి కార్యాలయంలో విశాఖ లోక్‌సభ సభ్యులు డాక్టర్ కంభంపాటి హరిబాబు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం గంటి మురళి మాట్లాడుతూ ఈ నెల 29న సాయంత్రం 6 గంటలకు వైశాఖి జల ఉద్యానవనంలో వేటూరి సుందరరామ్మూర్తి కలంనుంచి జాలువారిన 'పాడనా వాణి కళ్యాణిగా' శీర్షికన సినీ సంగీత విభావరి ఏర్పాటు చేశామన్నారు. మూడు దశాబ్దాలపాటు సినీ రంగానికి సేవలందిస్తున్న సాలూరు కోటికి సత్కరిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు, విశాఖ ఎంపి డాక్టరు కంభంపాటి హరిబాబు, మాజీ మంత్రి బొత్స సత్యనా రాయణ, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎంఎల్‌సి పి.వి.ఎన్. మాధవ్, ఎయు విసి ఆచార్య జి.నాగేశ్వరరావు, సియు విసి ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు, గీతం విశ్వ విద్యాలయం ఎం.శ్రీభరత్ తదితరులు హాజరవుతారని, కళాకారులు యావన్మంది విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవల oదిగా కోరారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**